## అందుకే పుకార్లను నమ్మరాదు

ఏపీ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ తాజా చిత్రం 'హరిహర వీరమల్లు' సినిమా రిలీజ్ డేట్ దగ్గర పడుతోంది. ఈ క్రమంలో, హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రమోషన్లలో పాల్గొంటోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నిధి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఈ సినిమా షూటింగ్ చాలా టైమ్ తీసుకుందని కొందరు అంటున్నారని...

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

## మిథున్ రెడ్డికి హైకోర్టులో షాక్

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో మిథున్ రెడ్డి ఏ4గా ఉన్నారు. మద్యం అమ్మకాల్లో పారదర్శకతను తగ్గించేందుకు ఆన్ లైన్ పేమెంట్ విధానాన్ని మాన్యువల్ మోడల్ గా మార్చడంలో మిథున్ రెడ్డిది కీలక పాత్ర అని సిట్ తరపు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు.

సూర్యాపేట | బుధవారం | 16-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:119 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# బనకచర్ల అజెండాపై తెలంగాణ అభ్యంతరం

## - నేడు ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రుల సమావేశం..

- పెండింగ్ ప్రాజెక్టులు సహా వివిధ అంశాలను అజెండాగా పంపిన తెలంగాణ
- బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవన్న తెలంగాణ ప్రభుత్వం
- కేంద్ర జలశక్తి మంత్రి పాటిల్‌తో బుధవారం భేటీ కానున్న ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు
- గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకునేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించిన ఏపీ
- దానివల్ల తమ రాష్ట్రం నష్టపోతుందని తెలంగాణ వాదన
- తెలంగాణ కూడా గోదావరి జలాలను వినియోగించుకోవచ్చన్న ఏపీ






హైదరాబాద్,జూలై15,(నిజం చెపుతాం) గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ రేపు ఢిల్లీలో భేటీ కానున్నారు. ఈ సమావేశం జలశక్తి మంత్రిత్వ శాఖ కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో మధ్యాహ్నం 2:30 గంటలకు జరగనుంది. ఈ సందర్భంగా బనకచర్ల ప్రాజెక్టుతో సంబంధం ఉన్న అంశాలతో పాటు ఇతర ఎజెండా పాయింట్లను సమర్పించాలని జలశక్తి శాఖ రెండు రాష్ట్రాల సీఎంల కార్యాలయాలను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను కోరింది. నిజానికి ఈ సమావేశం ఈ నెల 11న జరగాల్సి ఉండగా, సీఎంల అభ్యర్థన మేరకు 16వ తేదీకి వాయిదా పడింది. ఇరు రాష్ట్ర ముఖ్యమంత్రులు ఈ తేదీని ఖరారు చేశారు.

# మహిళలకు భద్రత, న్యాయం కావాలి

## లెక్చరర్ వేధింపులు భరించలేక విద్యార్థిని ఆత్మహత్య...

- ఒడిశాలో బీఈడీ విద్యార్థినికి లెక్చరర్ నుంచి లైంగిక వేధింపులు
- నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్న బాధితురాలు
- ఇది బీజేపీ చేసిన వ్యవస్థీకృత హత్య అన్న రాహుల్ గాంధీ
- నిందితుడిని కాపాడేందుకు బీజేపీ వ్యవస్థ యత్నిస్తోందని ఆరోపణ
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



జూలై15,(నిజం చెపుతాం) ఒడిశా బాలేశ్వర్ లోని ఫకీర్ మోహన్ కాలేజీలో బీఈడీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని లెక్చరర్ వేధింపులు భరించలేక కాలేజీ ప్రాంగణంలో నిప్పంటించుకున్న సంగతి తెలిసిందే. మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడిన ఆమె ప్రాణాలు విడిచింది. ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తూ... ఇది ఆత్మహత్య కాదని, బీజేపీ చేసిన వ్యవస్థీకృత హత్య అని అన్నారు. బాధితురాలిని రక్షించడంలో ఒడిశాలోని బీజేపీ ప్రభుత్వం విఫలమయిందని విమర్శించారు. న్యాయం కోసం, లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా బాధిత విద్యార్థిని ధైర్యంగా పోరాడిందని రాహుల్ అన్నారు. ఆమెకు న్యాయం చేయడానికి బదులు... అవమానించి, బెదిరించి, హింసించారని మండిపడ్డారు. నిందితుడిని కాపాడేందుకు బీజేపీ వ్యవస్థ ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. ఒక అమాయకురాలైన విద్యార్థిని తనకు తానుగా నిప్పంటించుకునేలా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కుమార్తెలు ప్రాణాలు కోల్పోతున్నా... మీరు ఇంకా మౌనంగానే ఉన్నారా? అని ప్రశ్నించారు. దేశానికి మీ మౌనం అవసరం లేదని... తమ ప్రశ్నలకు సమాధానాలు కావాలని అన్నారు. మహిళలకు భద్రత, న్యాయం కావాలని చెప్పారు. ఘటన వివరాల్లోకి వెళితే... బాధిత విద్యార్థినిని లెక్చరర్ సమీర్ సాహు కొన్ని రోజులుగా లైంగికంగా వేధిస్తున్నాడు. తనకు లొంగకపోతే భవిష్యత్తును నాశనం చేస్తానని బెదిరించసాగాడు. ఆయన వేధింపులు భరించలేని బాధితురాలు గత నెల 30న కాలేజీ యాజమాన్యానికి ఫిర్యాదు చేసింది.

# శ్రీశైలం గేట్లు మూసివేత



- ఈ నెల 8న శ్రీశైలం ప్రాజెక్టు గేట్లను తెరిచి దిగువకు నీరు విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- సుంకేసుల, జూరాల నుంచి శ్రీశైలంకు తగ్గిన వరద ప్రవాహం
- శ్రీశైలం వద్ద ప్రస్తుత నీటిమట్టం 882.50

ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు శ్రీశైలం జలాశయానికి గత పది రోజులుగా కొనసాగిన వరద ప్రవాహం ప్రస్తుతం తగ్గుముఖం పట్టింది. వరద ప్రవాహం తగ్గడంతో ప్రాజెక్టు అన్ని గేట్లను అధికారులు మూసివేశారు. ప్రస్తుతం జూరాల, సుంకేసుల నుండి శ్రీశైలం జలాశయానికి 65,985 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది.శ్రీశైలం కుడి, ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 68,753 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 882.50 అడుగులుగా నమోదైంది.గత వారం సుంకేసుల, జూరాల నుంచి నిత్యం లక్షకు పైగా క్యూసెక్కుల వరద రావడంతో శ్రీశైలం జలాశయం నిండుకుండలా మారింది. ఈ నేపథ్యంలో, ఈ నెల 8న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో డ్యామ్ అధికారులు గేట్లను తెరిచిన విషయం విదితమే.

## జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకు

# గుర్తింపు తెచ్చాయి

- దేశంలోని వ్యాక్సిన్లలో 33 శాతం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నామని వెల్లడి
- ఇక్కడి వ్యాక్సిన్లను ప్రపంచ దేశాలకు సరఫరా చేశామన్న రేవంత్ రెడ్డి
- కరోనా సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లను తయారు చేశాం
- జినోమ్ వ్యాలీలో ఐకోర్ కొత్త యూనిట్.. భూమిపూజ చేసిన సీఎం




# జగన్‌ను కలిసిన కరేడు గ్రామ రైతులు



నెల్లూరు జిల్లా ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో తమ సారవంతమైన భూములను ఇండోసోల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించడాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న రైతులు మంగళవారం నాడు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్‌ను కలిశారు. సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండే తమ సంట భూములను సోలార్ పరిశ్రమకు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని కోరుతూ జగన్‌కు వినతిపత్రం అందజేశారు.రైతుల సమస్యలను సావధానంగా విన్న జగన్, అన్నదాతలకు వైసీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి తరపున ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి, భూముల పరిరక్షణకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జగన్ ఇచ్చిన హామీతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కరేడు గ్రామ రైతులు గత కొంతకాలంగా తమ భూములను ఇండోసోల్ పరిశ్రమకు కేటాయించడంపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే భూసేకరణ నోటిఫికేషన్ ఇవ్వడంతో వారు భగ్గుమన్నారు. అప్పటినుంచి వివిధ రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నారు.. ఈ క్రమంలోనే వారు జగన్ ను కలిశారు. జగన్ ను కలిసిన సమయంలో రైతుల వెంట కందుకూరు అసెంబ్లీ స్థానం వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కూడా ఉన్నారు.

# నిర్బంధాల మధ్య పండుగలు నిర్వహించవద్దు



## - ఉజ్జయిని మహంకాళి ఆలయం వద్ద సమస్యలను తలసాని దృష్టికి తీసుకొచ్చిన భక్తులు

హైదరాబాద్,జూలై15,(నిజం చెపుతాం) నిర్బంధాల మధ్య పండుగలను జరపడం సరికాదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బోనాల సందర్భంగా ఉజ్జయిని మహంకాళి ఆలయం వద్ద తాము ఎదుర్కొన్న సమస్యలను పలువురు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిర్బంధాల మధ్య పండుగలు, జాతరలను నిర్వహించడం వల్ల భక్తులు ఇబ్బంది పడతారని చెప్పారు. 2014 నుంచి భక్తులు ఇబ్బంది పడకుండా, అసౌకర్యాలకు గురికాకుండా బోనాలను సంతోషంగా జరుపుకునే విధంగా తాము అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.

## తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం

# అన్యాయం చేయదు

- తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశంలో రేవంత్ రెడ్డి తెలంగాణ వాదన గట్టిగా వినిపించాలి: బండి సంజయ్
- కేంద్ర ప్రభుత్వానికి రెండు రాష్ట్రాలు సమానమేనని వ్యాఖ్య
- ముస్లింలను కలిపి బీసీలకు అన్యాయం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపణ



# బనకచర్ల అజెండాపై తెలంగాణ అభ్యంతరం

ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం, కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలను జలశక్తి మంత్రి చైర్మన్‌గా, రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా ఉన్న అపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉంది. ఈ భేటీ అపెక్స్ కౌన్సిల్ సమావేశంగా పరిగణించబడుతుందా? లేదా? అనేది స్పష్టంగా తెలియలేదు.గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకునేందుకు ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. గోదావరిలో సంవత్సరానికి 2,000 టీఎంసీలకు పైగా నీరు సముద్రంలో కలుస్తోందని, ఈ జలాలను ఉపయోగించుకోవడానికి ప్రాజెక్టుల నిర్మాణం అవసరమని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. తెలంగాణ ఈ జలాలను వినియోగించుకున్నా తమకు అభ్యంతరం లేదని, కేంద్రం సమక్షంలో చర్చల ద్వారా జల వివాదాలను పరిష్కరించుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ సమావేశం కీలకమైనదిగా భావిస్తున్నారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డును విజయవాడకు తరలించడం వంటి అంశాలు కూడా చర్చకు వచ్చే అవకాశం ఉంది. అయితే, తెలంగాణ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇప్పటికే ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి తమ అభ్యంతరాలను తెలిపారు. పర్యావరణం, కేంద్ర జలసంఘం అనుమతులను నిరాకరించాలని వారు లేఖలు రాశారు. ఈ సమావేశం ముఖ్యమైన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

# రోనా సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లను తయారు చేశాం

జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకు విశేషమైన గుర్తింపును తెచ్చిపెట్టాయని, ప్రపంచాన్ని కరోనా మహమ్మారి వణికించిన సంక్లిష్ట సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లను తయారు చేశామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శామీర్‌పేటలోని జీనోమ్ వ్యాలీలో ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దేశంలో ఉత్పత్తి అవుతున్న వ్యాక్సిన్లలో 33 శాతం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి అవుతున్నాయని అన్నారు. కరోనా సమయంలో ఇక్కడి నుంచి వ్యాక్సిన్లను తయారు చేసి ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని తెలిపారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, జీనోమ్ వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైనదిగా గుర్తింపు పొందిందని అన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టం హైదరాబాదులో ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు.

# తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేయదు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరగనున్న సమావేశంలో తెలంగాణ వాణిని బలంగా వినిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పిలుపు వచ్చింది. రేపు ఈ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో బండి సంజయ్ స్పందించారు.తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం చేయదని ఆయన అన్నారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని స్పష్టం చేశారు. బనకచర్ల ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని ముఖ్యమంత్రి వివరించాలని సూచించారు. కరీంనగర్‌లో పర్యటించిన బండి సంజయ్ మాట్లాడుతూ, బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన నిలదీశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతమని తేలితే, కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతంగా ఉండటం ఏమిటని ప్రశ్నించారు.బీసీలలో ముస్లింలను కలపడం సరికాదని ఆయన అన్నారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించబోమని, కానీ బీసీల్లో ముస్లింలను కలిపితే మాత్రం అడ్డుకుంటామని తేల్చి చెప్పారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లింలను కలుపుతూ అన్యాయం చేస్తోందని, బీసీ నాయకులు ప్రభుత్వాన్ని నిలదీయాలని అన్నారు.

# పెద్దమ్మతల్లి లింగమయ్య స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన జాలే నరసింహారెడ్డి

డిండి జులై 15, నిజంచెపుతాం : డిండి మండలంలోని తిప్పనేని గౌరారం గ్రామంలో శ్రీ పెద్దమ్మతల్లి లింగమయ్య స్వామి ఆలయ నిర్మాణానికి 25,000/- రూపాయలు విరాళం అందించిన పిసిసి సభ్యులు మరియు పి ఎ సి యస్ చైర్మన్ జాల నరసింహారెడ్డిఅనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. అడగగానే మంచి మనసుతో స్పందించి మా ఊరి పెద్దమ్మతల్లి లింగమయ్య స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన నరసింహారెడ్డి గార్కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ వారిపై వారి కుటుంబ సభ్యులపైన మా గ్రామ దేవతలు పెద్దమ్మతల్లి లింగమయ్య స్వాముల వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు..ఈ కార్యక్రమంలో శ్రీను ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు...



# డిండి గుండ్లపల్లి మండల నూతన తహాశీల్దార్ గా హన్మంతు శ్రీనివాస్ గౌడ్

డిండి జులై 15, నిజంచెపుతాం : డిండి గుండ్లపల్లి తాహాసిల్దార్ గా హన్మంతు శ్రీనివాస్ గౌడ్ మంగళవారం రోజు బాధ్యతలను స్వీకరించారు అయన ఇప్పటివరకు దేవరకొండ సివిల్ సప్లై డిప్యూటీ తాహాసిల్దారుగా విధులు నిర్వహించారు ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**- ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ.**

జనగాం జిల్లా జూలై 15 (నిజాం చెప్తాం):ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుపొదల లవ కుమార్ దాస గాని సుమ ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న నాయకులు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తక్షణమే మధ్యాహ్న భోజనం పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు విద్యార్థులు విద్యాభ్యసించడానికి దూర ప్రాంతాల నుండి రావడం జరుగుతుంది కావున రవాణా సౌకర్యాలు సరిగ్గా లేకపోవడం వలన పొద్దున తినకుండా రావడం జరుగుతోంది కాబట్టి వారికి ఆహార పోషకాలు తగ్గడం జరుగుతోంది దీని వలన విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు కాబట్టి తక్షణమే భోజన సౌకర్యం కల్పించాలని అన్నారు గత ప్రభుత్వం గాలి మాటలుగా హామీ ఇవ్వడం జరిగింది ఈ ప్రభుత్వమైనా విద్యార్థుల పట్ల చిత్తశుద్ధితో వారి యొక్క సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నటువంటి మూత్రశాలలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేసి ఇంటర్మీడియట్ పూర్తి చేసిన



విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చే క్రమంలో యాజమాన్యాలు ఇబ్బందులకు గురిచేస్తామన్నారు కావున తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చొరవతో స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను చూపిస్తే భవిష్యత్తులో కచ్చితంగా ప్రభుత్వానికి గుణపాఠం విద్యార్థి లోకం ద్వారా చెప్తామని హెచ్చరించారు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల సమస్యలు పరిష్కరించని ఎడల డిఐఈఓ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్య జిల్లా నాయకులు రమేష్ రాజు స్వాతి సంధ్య ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు

# 35 మంది విద్యార్థుల ఫుడ్ పాయిజన్ ప్రభుత్వ నిర్లక్ష్యమే


**- ఎంఎస్ఎఫ్ దేవరకొండ నియోజకవర్గంబిఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్**



చింతపల్లి జూలై 15 నిజం చెపుతాం. దేవరకొండ నియోజకవర్గం, ముదిగొండ గిరిజన ఆశ్రమ పాఠశాల లో ఫుడ్ పాయిజన్ అయిందనే విషయం తెలుసుకున్న మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ దేవరకొండ నియోజకవర్గం ఇన్చార్జ్ నల్ల శ్రీకాంత్ జాంభవ్ దేవరకొండ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లకు అడిగి తెలుసుకొని అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిందని నిన్న సాయంత్రం పెట్టిన చికెన్ తినడం తోటి వారికి ఫుడ్ పాయిజన్ అయిందని విద్యార్థులు తెలిపారు నిన్న రాత్రి నుండి వారికి వాంతులు విరోచనాలు అయితున్న వారిని ఆసుపత్రికి తరలించకుండా ఉదయం 10:00 గంటలకు పరిస్థితి చేయి దాటడం 35 మంది విద్యార్థులను ఆసుపత్రికి తరలించడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వము విద్యార్థుల పట్ల ఎంత ఆజాగ్రత్తగా ఉన్నదో దీన్నిబట్టి మనకు తెలుస్తాఉన్నది. హాస్టల్ అశుభ్రంగా ఉన్నదని , వారానికి ఒకసారి మరుగుదొడ్లను పరిశుభ్రం చేస్తారని, గర్ల్స్ హాస్టల్ లో బాయ్స్ వర్కర్స్ పనిచేయడం ఏంటని, వారు ఆవేదన వ్యక్తం చేశారు, రెండు సంవత్సరాలుగా కావస్తున్న, రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని, ఇట్లాంటివి పునరుత్వం కాకుండా చూడాలని, ఇలా అయితే ప్రభుత్వ పాఠశాలలపై, ప్రభుత్వ హాస్టళ్లపై, మారుమూల గ్రామాల్లో ఉన్న నిరుపేద విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం పోతుందని, ప్రభుత్వం ఇకనైనా మేలుకొని విద్యార్థుల పట్ల జాగ్రత్త వహించాలి, ఉచిత పథకాలు ఏమి వద్దు,ఉచిత నాణ్యమైన విద్య ఒక్కటి ఇస్తే చాలు, ప్రభుత్వ సొమ్మును విద్యార్థుల బాగు కోసం ఖర్చు చేస్తే ఇలాంటి సంఘటనలు జరగవని, విద్యార్థులకు ఎల్లవేళలా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ అండగా ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ నాయకులు కుమార్, ఉపేందర్, శివరాజ్, గణేష్ తదితరులు ఉన్నారు.

# బీసీలకు 42%శాతం రిజర్వేషన్ ప్రకటించిన సందర్బంగా సీఎం రేవతరెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 15 (నిజం చెపుతాం):- నిజామాబాద్ రూలర్ ఒకటవ డివిజన్ ఖానాపూర్ లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ 42% క్యాబినెట్ ఆమోదించిన సందర్భంగా పాలాభిషేకం చేయడం జరిగింది. బీసీ కుల సంఘాల తరపున మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అదేవిధంగా టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్, బిసి మంత్రి పొన్నాల ప్రభాకర్ గౌడ్, నిజామాబాద్ రూలర్ ఎంఎల్ఏ డాక్టర్ భూపతి రెడ్డి తెలంగాణ ప్రభుత్వానికి మా బీసీల అందరి తరపున బీసీల రిజర్వేషన్ ఆమోదం తెలిపినందువలన ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ కార్పొరేషన్ డివిజన్స్ అధ్యక్షులు కోర్వ రాజేంద్రప్రసాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐల రాజలింగం మాజీ ఎంపీటీసీ సాలు గారి సాయన్న మాజీ ఉపసర్పంచ్ గోధుమ మోహన్ సొసైటీ డైరెక్టర్ ఐల నరేందర్ కిసాన్ కేత్ అధ్యక్షులు వేముల వీరేందర్సీనియర్ నాయకులు ఉషన్న నర్సారెడ్డి




పిట్టల శ్యామ్ ఐల రవి సంతాజి గోపి శాల శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ దండిగా నరేష్ తాండ్ర గంగాధర్ సంతాజీ నాగరాజు సంఘం బాలు సత్యం వినోద్ బుడ్డ మధు పి గోపి శ్రీకాంత్ సంతాజి అబ్బన్న గ్రామ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం పాల్గొన్న జగిత్యాలజిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్.





జగిత్యాల, జులై 15 (నిజం చెపుతాం) మంగళవారం రోజున గొల్లపల్లి మండల కేంద్రంలోని ఆయిల్ పామ్ తోటల సాగు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా రైతు శ్రీ. బుర్రవేణి తిరుపతి గారి క్షేత్రంలో 6 ఎకరాలలో గౌరవ కలెక్టర్ గారు ఆయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ గారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. ఆయిల్ ఫామ్ మొక్కలను 90% సబ్సిడీ పై 20 రూ./- లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200/- సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 4700 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి శ్యామ్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ భాస్కర్,గొల్లపల్లి మండల ఎమ్మార్వో మరియు వ్యవసాయ అధికారి, ఉద్యాన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారి, ప్రజాప్రతినిధులు, లోహియా జిల్లా మేనేజర్ విజయ్ భరత్, క్షేత్ర సిబ్బంది, డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతి బా పూలే బాలికలగురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, జూలై 15 (నిజం చెపుతాం మంగళవారం.రోజున జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బా పూలే బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి బాలిక గురుకుల పాఠశాలలో పరిశీలించి పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అధికారులకు ఆదేశించారు. తప్పనిసరిగా పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించాలని, పరిశుభ్రంగా ఉంచాలని అదేవిధంగా విద్యార్థులకు మంచి భోజనాన్ని వంట సరుకులను ఎప్పటికప్పుడు పండ్లు కూరగాయలు తాజాగా ఉండాలి వంటగది ఆయిల్ పప్పు వంటకు సంబంధించినవి నాణ్యతను ఉండేలా చూడాలని పరిశీలించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యా విధానం బోధించే ఉపాధ్యాయుల విధానము విద్యార్థులకు బోధించే విధానంను విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ గొల్లపల్లి మండల తహసిల్దార్ వరందన్ డి సి ఓ %ఒ%



గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సుస్మిత మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చర్లపల్లి అభివృద్ధికి పనులకు రూ.4.21 కోట్ల నిధులు మంజూరు

**-ప్రత్యేక కృషి చేసిన పరమేశ్వర్‌రెడ్డి, బొంతు శ్రీదేవి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 15 (నిజం చెపుతాం) కాప్రా సర్కిల్‌లోని చర్లపల్లి డివిజన్‌కు భారీగా నిధులు మంజూరయ్యాయి. డివిజన్‌లోని వివిధ కాలనీలలో పలు అభివృద్ధి పనులకు ఏకకాలంలో రూ.4.21 కోట్ల నిధులను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి మంజూరు చేయించారు. చర్లపల్లి డివిజన్‌లోని చిన్నచర్లపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.30 కోట్లు చర్లపల్లి డివిజన్‌లోని మీనాక్షీనగర్, ఆఫీసర్స్ కాలనీ, నాగార్జుననగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.51కోట్లు చర్లపల్లి డివిజన్‌లోని ఈసీనగర్, బీఎన్‌రెడ్డినగర్‌లలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ1.46 కోట్లు. సీఎం రేవంతన్న ప్రత్యేక చొరవతోనే నిధుల విడుదల :పరమేశ్వర్‌రెడ్డిఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టిన ప్రతి అభివృద్ధి పని, దానికి అయ్యే నిధుల విడుదల చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతోనే నియోజకవర్గంలో అభివృద్ధి,



సంక్షేమం వేగంగా జరుగుతుందన్నారు. చర్లపల్లి డివిజన్ కు అభివృద్ధి పనులకు మంజూరు అయిన నిధుల ప్రొసిడింగ్ పత్రాలను పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ బొంతు శ్రీదేవితో కలిసి కాలనీ వాసులకు అంద చేశారు కార్యక్రమంలో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, కాంగ్రెస్ నాయకులు మీనాక్షి నగర్ కాలనీ,నాగార్జున నగర్,చిన్న చెర్లపల్లి, పెద్ద చెర్లపల్లి,ఆఫీసర్స్ కాలనీ,బిన్ రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి...

శేరిలింగంపల్లి, జులై 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి డివిజన్ పరిధిలోని చందానగర్ రైల్వే స్టేషన్ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు స్థానికుల సమాచారం, మృతుని వివరాలు రైల్వే పోలీసులు నిర్ధారించిన తర్వాత వివరిస్తున్నట్లు పోలీసుల సమాచారం.



# ఆరు గ్యారెంటీలలో ఆసరా పింఛన్లు 4000 ల కు ఎదురుచూపులు

కేశంపేట జూలై 15(నిజం చెపుతాం) కేశంపేట మండల కేంద్రంలో బీజేవైఎం జిల్లా ప్రతినిధి మల్లూంకర్ శివాజి ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీ లో ఒకటి చేయూత (ఆసరా పింఛన్లు) పథకం అమలు చేయాలని కోరుతూ కేశంపేట ఇంచార్జ్ ఎంపీడీవో కిష్టప్ప కి వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 4000 రూపాయల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి తుంగలోకి తొక్కిందని విమర్శించారు కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబం భవిష్యత్తు అగమ్యగోచరం. నడిసంద్రంలో పడవను నడిపే నావికుడు హఠాత్తుగా కనుమరుగైతే.. సంద్రంలో చిక్కుకున్న ప్రయాణికుల పరిస్థితి ఎలా ఉంటుందో.. ఆ కుటుంబం పరిస్థితి కూడా అలాగే ఉంటుంది. ఆర్థికంగా, ఆలంబనగా అన్నిరోజులూ ఏ కష్టం రాకుండా చూసుకున్న వ్యక్తి దూరమైన ఆవేదన వైపు.. భవిష్యత్తుపై బెంగ మరోవైపు.. ఇలాంటి పరిస్థితులతో సతమతమయ్యే కుటుంబాలు ఎన్నో. అయితే భర్తను కోల్పోయి.. కుటుంబాన్ని నడపకలేక ఆర్థికంగా ఇబ్బందులు పడే వితంతువులకు భరోసా కల్పించేలా వితంతు పింఛన్ల విషయం ప్రభుత్వం భర్తను కోల్పోయిన భార్యకు



వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేసారు తక్షణమే పింఛన్లు మంజూరు చేయకపోతే పేద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివగౌడ్.మణికంఠ.దోబల శ్రీనివాస్.ఈశ్వరిబాయి.ఉడుత మణేమ్మ.కోస్గి లక్ష్మమ్మ.పరివర్ బేగం.టీ.పద్మ.మమత.బోజం యాదమ్మ.తదితరులు ఉన్నారు

# కమ్యూనిటీ హాల్ వేలం వేయుట ఆపాలి

**- ఈటల రాజేందర్ కు వినతి పత్రం ఇచ్చిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కాలనీ ల సంక్షేమ సంఘాలు**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 15 (నిజం చెబుతాం) మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలనీ మెయిన్ రోడ్ పై ఉన్న కమ్యూనిటీ హాల్ ను హౌసింగ్ బోర్డు డిపార్ట్మెంట్ వారు వేలం వేయుటకు నిర్ణయం తీసుకొని ముందస్తు జాగ్రత్తగా కాలనీల సంక్షేమ సంఘాలకు కెవిఎట్ పిటిషన్ వేసి నోటీసులు ఇవ్వడం జరిగిందని, ఈ కమ్యూనిటీ హాల్ వేలం ప్రక్రియని నిలుపుదల చేసి, ఈ కమ్యూనిటీ హాల్ ని కాపాడవలసిందిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని, కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి కలవగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హెచ్ బీ కాలనీ ఫేజ్-1 అండ్ ఫేజ్-2 కాలనీల సంక్షేమ సంఘ ప్రతినిధులతో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ని కలిసి



సమస్యను వివరించడం జరిగింది. ఈ సమస్యపై స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తో అధికారులను, మంత్రులను కలిసి సమస్య పరిష్కరించే విధంగా సహకారం అందిస్తానని, ఈ వేలం ప్రక్రియను నిలుపుదలకు కృషి చేస్తానని తెలిపారు,

# తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ అందుకున్న జర్నలిస్ట్ సీత భూపాల్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 15(నిజం చెపుతాం) తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఆదివారం వరంగల్ లో నిర్వహించిన జాతీయ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణానికి చెందిన సీత భూపాల్ కు ట్రస్టు వ్యవస్థాపక చైర్మన్ మాచవరం గౌరీశంకర్ గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రదానం చేశారు. జర్నలిజం రంగంలో చేస్తున్న కృషిని గుర్తించి ఇట్టి అవార్డును ఇవ్వడం జరిగిందన్నారు.కార్యక్రమంలో వీరితో పాటు సినిమా డైరెక్టర్ సేనాపతి, తెలంగాణ స్టేట్ అడ్వకేట్ జె.ఎ.సి కన్వీనర్ మంజుల, బి.సి.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొండ లలిత హైకోర్టు అడ్వకేట్ అండ్ సోషల్ వర్కర్ స్వరలత, సమాచార హక్కు చట్టపరిరక్షణ కమిటి తెలంగాణ అనిత, వుమెన్స్ స్కిల్ డెవలప్ మెంట్ ఆత్మ



నిర్భర్ కాంచన్ జోషి, జై భీమ్ పార్టీ స్టేట్ ప్రెసిడెంట్ ఉమాదేవి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా అమలు చేయాలి









**- మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**

**- ఇందిరాపార్క్ బీసీ ధర్నాకు భారీగా తరలి వెళ్లిన నియోజకవర్గ బీఆర్ఎస్ బీసీ నేతలు**

కేశంపేట జూలై 15 (నిజం చెపుతాం)రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా పూర్తి స్థాయిలో అమలు చేయాలని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర రాజధాని ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన మహాధర్నకు నియోజకవర్గంలోని బీసీ బీఆర్ఎస్ నేతలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ పేరుతో బీసీలలో మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. గతంలో చాలా బిల్లులు అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పటికీ అవి అమలు కాలేదని, ఏ బిల్లు కైనా రాజ్యాంగపరమైన ఆమోదం లభించినప్పుడే అమల్లోకి వస్తుందనే విషయాన్ని బీసీలు గ్రహించాలని కోరారు. ఇటీవల కాలంలో బీసీల రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ నేతలు అర్థం లేని ప్రకటనలు చేస్తూ బీసీలను గందరగోళానికి గురి చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాజ్యాంగబద్ధంగా బీసీ రిజర్వేషన్లను అమలు చేసి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ ఎంపీపీ యువనేత రవీందర్ యాదవ్ , ఏఎంసి మాజీ చేర్మెన్ లక్ష్మీనారాయణ గౌడ్ ,యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ గౌడ్, కొత్తపేట మాజీ సర్పంచ్ నవీన్ , మాజీ ఎంపిటిసి మల్లేష్ , మాజీ సర్పంచ్ శ్రీను , గణేష్ , నరేష్ , దశరథ్, సుభహన్ , శ్రీశైలం , అరవింద్ , అసిఫ్ , భాస్కర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్వీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు





**- జూలై 19 న వినఆర్ గార్డెన్ లో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 15 (నిజం చెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విషప్రచారాలను తిప్పికొట్టేందుకు అవసరమైన విషయాలను బీఆర్ఎస్ విద్యార్థి విభాగానికి తెలియ జేయనున్న కేటీఆర్ హరీష్ రావు ఈ నెల 19వ తేదీన ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ డివిజన్ లో గల వి ఎన్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో కేటీఆర్, హరీష్ రావు అధ్యక్షతన జరగనున్న శిక్షణ కార్యక్రమం. ఏర్పాట్లను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేషన్ చైర్మెన్ రాకేష్ , బి ఆర్ ఎస్ వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగ బాలు స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పెట్ డివిజన్ దుర్గ నగర్ లో పర్యటించిన కార్పోరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

అంబర్పేట్: జులై 15( నిజం చెప్తాం ) ఈ సందర్భంగా కార్పొరేటర్ దుర్గ నగర్ లో స్థానిక బస్తీ ప్రజలతో కలిసి వెలగని వీధిదీపాలని పరిశీలించడం జరిగింది,వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందిని పిలిపించి వెలగని విద్యుత్ దీపాలని బాగు చేయాలని తెలియజేశారుఈ కార్యక్రమంలో స్థానిక బస్తీ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబర్ పెట్ డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్,సోషల్ మీడియా అధ్యక్షుడు రంగు ఉదయ్ గౌడ్, శంకర్,లక్ష్మి, దినేష,సంతోష్ చారి,వినయ్ తదితరులు పాల్గొన్నారు.




# శేరిలింగంపల్లి లో ట్రాఫిక్ రూల్స్ పాటించేది ఇంకెప్పుడు...?

శేరిలింగంపల్లి, జులై 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హైదరాబాద్ నగరం లో వాహన దారులు రెచ్చిపోతున్నారు... ట్రాఫిక్ పోలీస్ వాళ్ళని సైతం లెక్క చేయకుండా వాళ్ళకి నచ్చినట్లు వాహనాలను నడుపుకుంటూ పోతున్నారు... తాజాగా శేరిలింగంపల్లి నుంచి గచ్చిబౌలి వెళ్లే రహదారిలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదురుగా ఉండే యూ టర్న్ దగ్గర వన్ వే లో వస్తున్న ఒక టూ వీలర్ ( టీ ఎస్ 07 కే సి 2461 )వాహనాన్ని డ్యూటీ లో ఉన్న పోలీస్ ( పి సి నవీన్ ) ఆపుతుండగా పట్టించుకోకుండా పోలీస్ ని సైతం డి కొట్టుకుంటూ వెళ్లిపోతున్నారు... ఇంకా ఎన్ని విధాలుగా పోలీస్ లు రూల్స్ కఠినం చేస్తున్న వాహనదారుల ఆట కట్టించలేకపోతున్నారు నగర పోలీస్ వ్యవస్థ. ఇటువంటి



వాళ్లపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు చెబుతున్నారు. రాంగ్ రూట్ వాహన దారుడు పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ వాళ్ళను కోరుతున్నాము.

# శ్రీ విజయ గణపతి దేవాలయంలో పూజలు...

గండిపేట్, జులై 15 (నిజం చెపుతాం): శ్రీ విజయ గణపతి దేవాలయంలో సంకట హర్ చతుర్థి పూజలను ఘనంగా నిర్వహించారు హైదర్ షాకోట్ గ్రామంలో శ్రీ విజయ గణపతి దేవాలయంలో మహాగణపతికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలను లంగర్ హౌస్ వైశ్య సంఘం మాజీ అధ్యక్షులు కంచర్ల వెంకటేష్ గుప్తా రేఖ, ఆచంట సోమశేఖర రావు శంకర్ నారాయణమ్మ దంపతులు కలిసి ఈ పూజలను చంద్రశేఖర్ శర్మ పంతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం రాత్రి అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులతోపాటు సుమారు 500 మంది పైనే భక్తులు పాల్గొన్నారు.



# రామంతపూర్ భగయత్ కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా





**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జులై 15 (నిజం చెపుతాం) రామంతాపూర్ బగాయత్ వెంకట సాయి నగర్ కాలనీ సర్వే నెంబర్ 40 ,40/%ూ% బీరప్ప దేవాలయం వెనకాల లైన్ లో సాంక్షన్ అయినా ప్రారంభోత్సవం జరగాల్సినటువంటి బ్రిడ్జ్ స్థలాన్ని మంగళవారం కాలనీవాసులతో కలిసి పరిశీలించిన బండారి లక్ష్మారెడ్డి ఈ మేరకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బాక్స్ కల్వర్టు పనులను వచ్చేవారంలో ప్రారంభిస్తానని వాటితోపాటు కాలనీలో డ్రైనేజీ లైన్లు సీసీ రోడ్లు సాంక్షన్ చేయిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో గంధం నాగేశ్వరరావు, బోసానీ పవన్ కుమార్ ,సర్వే సత్తయ్య యాదవ్, రమేష్ గౌడ్ , ఎ .విజయేందర్ రెడ్డి, శంకర్, రమేష్ యాదవ్, హుస్సేన్, శివ యాదవ్, ఐలేష్ యాదవ్, గోపాల్, అశోక్, గోవింద్, శీను, పరశురాం, కీర్తి తదితరులు పాల్గొన్నారు

# పేదల సంఘం పార్టీ ఆధ్వర్యంలో చలో ఉట్నూర్ !!



జన్నారం,జులై 15,(నిజం చెపుతాం న్యూస్) మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో నేడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మరియు జన్నారం మండల అధ్యక్షులు పేదల పార్టీ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27న ఉట్నూర్ లో జరిగే భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని సభను విజయవంతం చేయాలని ఈరోజు మండల కేంద్రంలో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పేదలకు భూమి లేక వలస వెళుతూ నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదలకు వీలైనంత తొందరలో భూమిని దున్నుకోవడానికి అప్పచెప్పి భూమికి పట్టాలు ఇవ్వాలని ఈరోజు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ధారంగుల ఎల్లయ్య,జిల్లా జనరల్ సెక్రెటరీ వేముల నర్సయ్య,జన్నారం మండల అధ్యక్షులు బోడ కిషన్ నాయక్,జనరల్ సెక్రెటరీ చిందం రాజమౌళి,జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ సంధ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**- తెలంగాణ బీసీ ఉద్యమ నేతసుంకేట పోశెట్టి**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 15 (నిజం చెపుతాం)ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై ఎమ్మెల్సీ కవిత అనుచరులు చేసిన దాడిని బీసీ సంఘాలు గా మేము ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ సుంకేట పోశెట్టి మంగళవారం పాత్రికేయులతో మాట్లాడుతూ అన్నారు.ప్రజాస్వామ్యంలో,ఒకరిపై ఒకరు విమర్శలు ఆరోపణలు చేస్తే ప్రజా స్వామ్య పద్ధతిలో ఖండించాలి, అంతె కానీ దాడులు చేయటం సరైన పద్ధతి కాదు అదె కోణం లొ ఎమ్మెల్సీ కవిత ఒక మహిళాను అవమానించారానుకుంటే, నిరసనలు తెలియ పరచాలి కానీ దాడులు చేయటం,మంచి పద్ధతి కాధని సుంకేట పోశెట్టి అన్నారు. భవిష్యత్తు లొ ఇలాంటి దాడులు చేస్తే సహించేదిలేదని, ఆయన అన్నారు.

# ఎంపిడివో ను సన్మానించిన భారాస నాయకులు



నేరడిగొండ జులై15(నిజం చెబుతాం న్యూస్) నూతన గా ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన శేఖర్ ను నేరడిగొండ అభివృద్ధి అధికారి భారాస నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. అనంతరం నేరడిగొండ మండల అభివృద్ధికి తోడ్పడలని కోరారు. ఈ కార్యక్రమంలో భారాస నాయకుడు సాబ్లే సంతోష్ సింగ్, బోరిగాం మాజీ సర్పంచ్ జాదవ్ పవన్, నేరడిగొండ మాజీ వార్డు సభ్యులు రాథోడ్ రాజశేఖర్, యువ నాయకులు బాక్రే లక్ష్మణ్, రాథోడ్ పాండు, రాథోడ్ నకులుడు, వడ్డెర సంఘ మండల అధ్యక్షులు బొంతుకుల శ్రీను, నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పురుషోత్తం, ప్రసాద్, బొదాస్ శంకర్, కుంచపు గోవింద్, గోగుల సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

# కల్లు కొంపౌండ్ సీజ్..



తలమడుగు జులై 15( నిజం చెపుతాం ప్రతినిధి): గ్రామస్థుల కోరిక మేరకు కల్లు కాంపౌండ్ ను సిజ్ చేశారు ఎక్సైజ్ శాఖ అధికారులు సోమవారం ఖోడదు గ్రామస్తులు యువజన సంఘాలు కలసి గ్రామం లో ఉన్న కల్లు కొంపౌండ్ ను తొలగించాలని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందించారు మంగళవారం వారం ఎక్సైజ్ శాఖ అధికారులు కల్లు కొంపౌండ్ ను తనిఖీలు నిర్వహించి కల్లు శాంపిల్ సేకరించడం జరిగింది ప్రధాన రహదారి కీ అనుకోని కల్లు కొంపౌండ్ ఉండడం రహదారి ప్రమాదాలు జరుగుతున్నందున కల్లు కొంపౌండ్ ను సిజ్ చెయ్యడం జరిగింది అని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు

# జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో (కేజీబీవీ) మౌలిక వసతులను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 15 (నిజం చెపుతాం)సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశం కలెక్టర్ మాట్లాడుతూ, కేజీబీవీ విద్యాలయాల్లో నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పైకప్పుల లీకేజీలు, మరమ్మత్తులు, అదనపు మరుగుదొడ్లు, ఫ్లోరింగ్, తలుపులు, కిటికీలు తదితర అంశాలపై తహసీల్దార్లు, ఇంజినీరింగ్ అధికారులు నివేదిక అందజేయాలని సూచించారు. అవసరమైన చోట ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా పనులు చేపట్టాలని, దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తిచేయాలన్నారు.అనంతరం వైద్యాధికారులతో సమీక్షించిన కలెక్టర్, మండలాలలోని పిహెచ్‌సీలకు అనుబంధంగా సబ్ సెంటర్ల నిర్మాణంపై ప్రణాళిక రూపొందించాలన్నారు. నిర్మాణంలో ఉన్న సబ్ సెంటర్ల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పూర్తయిన కేంద్రాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, డీఈఓ రామారావు, డీఎంహెచ్ఓ రాజేందర్, కేజీబీవీ సమన్వయకర్త సలోమి కరుణ, తహసీల్దార్లు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జులై 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పి.వి. కాలనీ సింగరేణి హై స్కూల్ 2002%-%2003 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఘనంగా ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా మాజీ ఉపాధ్యాయులు జే.వి. కృష్ణరావు, అరుణ పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు. పాత జ్ఞాపకాలను తిప్పి చూసుకుంటూ, విద్యార్థులు తమ బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగంతో మాట్లాడారు. “పాఠశాల అనేది మాకు రెండవ ఇల్లు వంటిదని, ఉపాధ్యాయుల ద్వారా నేర్చుకున్న విలువలు జీవితాన్ని మలచినవే” అని వారు తెలిపారు. ఈ సందర్భంగా 2002%-%2003 విద్యాసంవత్సరపు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి యామిని, మాధవరావు, రాజేష్, దుర్గాప్రసాద్, నాగేశ్వరరావు తదితరులు కీలకంగా కృషి చేసి తమ స్నేహితులను ఒక ఒకే వేదికపై చేర్చి ఎంతగానో అందించారు. ఈ ఆత్మీయ సమ్మేళనం విద్యార్థుల్లో ఒకరిని కాదు అందరినీ ఉర్రూతలూగించేలా సాగింది.

# చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్లలో వసతి పొందుతున్న పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు...

**- అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 15 (నిజం చెపుతాం)జిల్లాలోని చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్ల ( సి సి ఐ ఎస్)లో వసతి పొందుతున్న చిన్నారులకు ఆరోగ్యశ్రీ పథకం వర్తింపజేస్తున్నట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని 44 మంది అనాథ చిన్నారులకు ఆరోగ్యశ్రీ కార్డులు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. దీంతో వారు ప్రభుత్వంతో పాటు గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రుల్లో కూడా ఏకంగా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు పొందే అర్హత కలిగారని తెలిపారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో అనాథ చిన్నారులకు ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసిన రెండవ జిల్లా నిర్మల్ కావడం గర్వకారణమన్నారు.

# గేద,ఆవు పాల కంటే మేక పాలు శ్రేష్టం

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ మణుగూరు జూలై 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గేద, ఆవు పాల కంటే మేకపాలు ఎంతో శ్రేష్టమైనవి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కొత్తగూడెం ఫుడ్ కోర్ట్ నందు మహిళా శక్తి క్యాంటీన్ లో మేకపాల విక్రయ స్టాల్ ను కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మహిళా శక్తి క్యాంటీన్ సభ్యులతో ముచ్చటించి మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా వారు విక్రయిస్తున్న ఆహార పదార్థాల వివరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు.అనంతరం వారు ఇచ్చిన మేకపాలను త్రాగారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాల కు వెళ్లే విద్యార్థులకు తప్పనిసరిగా మేకపాలు త్రాగించాలని ఇవి ఎంతో శ్రేష్టమైనవి ,స్వచ్ఛమైనవి అని అన్నారు. జిల్లావ్యాప్తంగా రెండు లక్షల మేకలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం మార్కెట్లో గేద, ఆవు పాలు లీటర్ 80 రూపాయల వరకు ధర ఉన్నదని అదే ధరకు మేకపాలు కూడా విక్రయించవచ్చని ఇవి ఎంతో ఆరోగ్యకరమని తెలిపారు. జిల్లాలోని రైతులు ముందడుగు వేసి లీటర్ నుండి ప్రారంభించినప్పటికీ రైతులకు 3వేల నుంచి 4 వేల రూపాయలు అదనపు ఆదాయం కూడా లభిస్తుంది అన్నారు. ఈ మేకపాలను విక్రయించడం ప్రారంభించడం ద్వారా జిల్లాలో సంవత్సరానికి 50 కోట్ల వ్యాపారానికి అవకాశం ఉందన్నారు. జిల్లాలో మేకల పెంపకానికి పశు గ్రాసానికి అనువైనది అన్నారు. నగరాల్లో మేకపాలతో పన్నీరు, చీజ్ వంటివి తయారుచేసి ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని మన ప్రాంతంలో కూడా వీటిని వినియోగించడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని రైతులు ఈ దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి వెంకటేశ్వర్లు, డాక్టర్లు ఆనందరావు, బాలకృష్ణ, రామకృష్ణ ,సంతోష్, గోపాలమిత్ర సత్యనారాయణ, మహిళా శక్తి క్యాంటీన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య కారణం వల్ల యువతీ ఆత్మహత్య



తలమడుగు జులై 15( నిజం చెపుతాం ప్రతినిధి ): మానసిక వ్యాధి తో బాధపడుతున్న యువతీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం సుంకిడి గ్రామం లో చోటు చేసుకుంది కుటుంబ సభ్యులు పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం సుంకిడి గ్రామానికి చెందిన గంగాధరి సత్యనారాయణ కు ఒక కొడుకు కూతురు గంగాధరి నందిని (19) డిగ్రీ చివరి సంవత్సరము చదువుతుంది గత కొన్ని సంవత్సరాల నుండి మానసిక వ్యాధి తో బాధపడుతున్న నందిని ని పలుమార్లు డాక్టర్ చూయించారు కొంత కాలం బాగానే ఉన్న కొన్ని రోజుల నుండి మళ్ళీ వ్యాధి బారిన పడింది సోమవారం సాయంత్రం సమయం లో స్నానానికి వెళ్తున్న అని చెప్పి బాత్ రూమ్ లోని వెళ్లిన నందిని చాలా సమయం అయినా ఇంకా బయటకు రాకపోవడం తో ఎటువంటి స్పందన రాలేదు తల్లి బాత్ రూమ్ పక్కనుండి చూడగా బాత్ రూమ్ లో గల ఇనుప రాడ్డు కు చున్నీ తో ఆత్మహత్య చేసుకుంది కుటుంబ సభ్యులు గమనించి వెంటనే రిమ్స్ తరలించగా చికిత్స తీసుకుంటూ చనిపోయిందని కుటుంబ సభ్యులు తెలిపారు మృతురాలి తండ్రి పిర్యాదు మేరకు ఎస్సై రాధికా కేసు నమోదు చేశారు

# ఫ్లాపులలోను పారితోషికాన్ని పరిగెత్తిస్తున్న శ్రీలీల

తెలుగు తెరపై శ్రీలీల రాకెట్ వేగంతో దూసుకొచ్చింది. పూజ హెగ్డే .. రష్మిక .. కీర్తి సురేశ్ జోరు ఇక్కడ కొనసాగుతూ ఉండగానే శ్రీ లీల ఎంట్రీ ఇచ్చింది. వరుస అవకాశాలతో దూసుపోయింది. ఒకానొక దశలో ఎక్కడ చూసినా ఆమె సినిమా షూటింగులే కనిపించాయి. ఆ స్థాయిలో ఈ మధ్య కాలంలో జోరు చూపించిన కథానాయికలు ఎవరూ లేరనే చెప్పాలి. స్టార్ హీరోల సరసన సందడి చేస్తున్న ఈ బ్యూటీ ఇప్పుడు ఓ కొత్త హీరో జోడీ కడుతోంది. ఆ సినిమా పేరే ‘జూనియర్’.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# అజోల్లా తో ఎన్నో ప్రయోజనాలు

**- వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి.**
**-వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ్ రావు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి బీ మణుగూరు, జూలై 15(నిజం చెపుతాం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం అజోల్లా వాతావరణ నత్రజనిని స్థిరీకరించి పంటలకు ముఖ్యంగా వరికి విలువైన సహజ ఎరువుగా మారుతుందని వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి అన్నారు.మణుగూరు మండలం, మల్లారం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రాహుల్ రెడ్డి ,వ్యవసాయ విస్తరణ అధికారి లక్ష్మణ్ రావు లు రైతుల పొలాలను సందర్శించి, వరి పొలాలలో అజోల్లా వేసుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి రైతులకు వివరించారు.జీవ ఎరువులు:అజోల్లా వాతావరణ నత్రజనిని స్థిరీకరిస్తుంది, ఇది పంటలకు, ముఖ్యంగా వరికి విలువైన సహజ ఎరువుగా మారుతుందని అన్నారు. నీటి ఉపరితలాలపై దీని దట్టంగా పెరుగుదల వరి పొలాల్లో కలుపు మొక్కలను అణచివేయడానికి సహాయపడుతుంది.అజోల్లా మ్యాట్లు నేలను స్థిరీకరించగలవు కొన్ని ప్రాంతాలలో కోతను నిరోధించగలవని,అజోల్లా నీటి నుండి పోషకాలను కాలుష్య కారకాలను గ్రహించి, దానిని శుద్ధి చేయడంలో సహాయపడుతుందని తెలిపారు.అజోల్లా అనేది పశువులు, కోళ్ళు మరియు చేపలకు, ప్రోటీన్ అధికంగా ఉండే మేత అని నీటి ఉపరితలంపై దోమలు గుడ్లు పెట్టకుండా నిరోధించడం ద్వారా దోమల పెరుగుదలను తగ్గించవచ్చున్నారు.అజోల్లాకు అధిక పోషక విలువలు ఉండటం వల్ల, ముఖ్యంగా అంతరిక్ష పరిశోధనలో, మానవులకు ఒక సంభావ్య ఆహార వనరుగా పరిశోధించబడిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిఅర్పి కొండ్రు మల్లేష్, కారం రమేష్, కారం చుక్కమ్మ, తోలెం వివేక్, బానోత్ కోటేశ్వరరావు ఇతర రైతులు పాల్గొన్నారు.

# నాసాలో మణుగూరు శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం

**- శ్రీ చైతన్య ప్రిన్సిపల్ యుగంధర్**
**- అకాడమిక్ డీన్ భాస్కర్ రెడ్డి**
**- సి బ్యాచ్ ఇంచార్జ్ కొమరయ్య**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు జులై 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గుట్ట మల్లార%శీ% లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు నాసా ప్రాజెక్ట్ గా స్టార్ బ్లూము అనే ప్రాజెక్టును పిల్లలు తమ స్వశక్తితో తయారు చేసినారు ఆ ప్రాజెక్టుకి స్టేట్ లెవెల్ లో సెకండ్ ప్రైజ్ గెలుపొందారు ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు యుగంధర్ మాట్లాడుతూ మా శ్రీ చైతన్య విద్యార్థు లు ప్రతిదానిలో ముందంజులో ఉంటా రని వారికి సహకరించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు ఇంకా ఇదే విధంగా ఈ సంవత్సరము కూడా ఇలాంటి కాంపిటీషన్ ఎగ్జామ్స్ లో ముందంజులో ఉండాలని కొనియాడారు పిల్లలకు షీల్డ్స్ అండ్ సర్టిఫికెట్ స్ ఇచ్చి అభినందించారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య ప్రిన్సిపల్ యుగంధర్ అకాడమిక్ డీన్ భాస్కర్ రెడ్డి సి బ్యాచ్ ఇంచార్జ్ కొమరయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారుం

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



హుజూర్ నగర్ జులై 15 నిజం చెపుతాం న్యూస్ శాసనసభ్యులు, రాష్ట్ర ఇరిగేషన్ మరియు సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి యొక్క కృషితో, సీఎం సహాయ నిధి నుండి మంజూరైన, 60,000 చెక్కును, సంబంధిత బాధితుడు వల్లబుదాసు రాజేషహుజూర్నగర్ లో కాంగ్రెస్ కార్యాలయంలో, అందజేస్తున్న రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు, నాయకులు కోడి కొల్లపూడి యోహాన్ ఎడవల్లి వీరబాబు, కష్టాల సైదులు, ముస్తఫా, కస్థా ల దిల్, ఉద్దండు ,గణేష్

# క్విజ్ పోటీలో విజేతలైన వారికి బహుమతి ప్రధానం



నాగారం జులై 15. నిజం చెపుతాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసునూరు నందు వారాంతంలో నిర్వహించే క్విజ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జరిగిన క్విజ్ పోటీలో విజేతలైన వారికి మరియు పాల్గొన్న వారందరికీ బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయులు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ వార్డు గ్రహీత డాక్టర్ యర్ర హరికిషన్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని విజేతలకు బహుమతులను మరియు విద్యార్థులందరికీ పండ్లు పంపిణీ చేశారు. ఆంగ్ల ఉపాధ్యాయురాలు శ్రీమతి విజయలక్ష్మి కూడా ఆర్థికంగా సహకరించారు. గౌరవ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బత్తిని విష్ణుమూర్తి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాద్యాయ, సిబ్బంది కే. సైదులు, వై. శివకుమార్ శోభారాణి, కళమ్మ, వెంకన్న, శ్రీదేవి, జిలాని, భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు

# మంగళవారంఆంజనేయ స్వామికి పంచామృతాలతో అభిషేకాలు ప్రత్యేకపూజలు.





**- శ్రీ నూతన కోదండ రామాలయంలో.**

నేరేడుచర్ల, జూలై 15 (నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల లోని నూతన శ్రీ కోదండ రామాలయంలో కొలువైన ఆంజనేయ స్వామికి మంగళవారం పంచామృతాలతో అభిషేకాలు చేశారు, ఆలయ పూజారి బృందావనం తేజ ఆధ్వర్యంలో ఆవు పాలు ఆవు పెరుగు తేనే పన్నీరు పండ్ల రసాలు గంధం పంచదార తదితరాలతో వేదమంత్రాలతో సాంప్రదాసిద్ధంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక అభిషేకాలు చేసి ప్రత్యేక వస్త్రాలతో పూలమాలలతో అలంకరణ చేశారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ శ్రీ కోదండ రామాలయంలో ప్రతి మంగళవారం ఉదయం 7 గంటల నుండి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు భక్తులు పాల్గొని కోదండ రాముడి ఆంజనేయస్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ పూజా కార్యక్రమాల్లో మండల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చింతకుంట్ల వ్రార్ణ చంద్రా రెడ్డి, కుంకు శ్రీనివాసరావు,జెట్టివెంకన్న,దేవేంద,ర్యాంపెల్లినారాయణరెడ్డి,కొణతం విజయలక్ష్మి,తాటికొండ పుల్లమ్మ,తడకమల్ల అరుణ, భక్తులు పాల్గొన్నారు

# యువత రాజకీయాలపై ఆసక్తి చూపాలి

**- ఎన్నికల్లో డబ్బు ప్రభావం తగ్గిస్తామె అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం అవుతుంది**
**- బూతులు తిడితేనే నిజమైన నాయకుడు అవుతాడనేదే భ్రమ**
**- యువత ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి రామచంద్రరావు.**



కోదాడ, జూలై 15( నిజం చెపుతాం )ప్రధాని మోడీ నేతృత్వంలో భారత్ విద్య వైద్య రక్షణ ఆర్థిక సాంకేతిక రంగాలలో రికార్డు స్థాయిలో అభివృద్ధి దశకు చేరి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామ చందర్ రావు స్పష్టం చేశారు. కోదాడ శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసంగించారు. కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన తాను సొంత ప్రాంతం మమకారంతో బాధ్యత చేపట్టిన తొలి పర్యటన ఇదేనని పేర్కొన్నారు... ఇక్కడి జ్ఞాపకాలు తనకెప్పుడూ మధురస్మృతులేనన్నారు.. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పది సంవత్సరాల కాలంలో రహదారుల విస్తరణ శర వేగంగా జరిగిందని రాష్ట్రంలో 13 జాతీయ రహదారులు వందల కోట్లతో నిర్మాణం జరిగిందన్నారు.. . గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర దేశాల ఎదుటచేయి చాచాల్సిన దుస్థితి ఉండేదని అయితే ఇప్పుడు బిజెపి పాలనలో మనమే పేద దేశాలకు అన్ని రంగాలలో సహాయం చేస్తున్నామని గుర్తు చేశారు కరోనా సమయంలో దేశంలోని 140 కోట్ల మందికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ను సరఫరా చేయడమే కాక ప్రపంచంలోని 150 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్ ని పంపిణీ చేసిన చరిత్ర మనకుందన్నారు. బిజెపి నేతృత్వంలో.. 2047 కల్లా భారతదేశ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. దూకుడుగా వ్యవహరించటం అంటే బూతులు మాట్లాడడం వివాదాలు సృష్టించటం. దాడులు చేయటం కాదని రాజకీయ నేతలు ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలని.. పార్టీ తమకు అదే నేర్పిందన్నారు.ప్రతిపక్షాల నేతలు ప్రత్యర్థులే కానీ శత్రువుల కారని వ్యక్తిగత దూషణ సరికాదన్నారు. రాష్ట్రంలో తమ పార్టీ ఇప్పటికే రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే స్థాయికి ఎదిగిందని స్థానిక సంస్థల్లో తమ సత్తా చాటుతామన్నారు.. ఎన్నికలలో ధన ప్రవాహం నిలువరించబడితేనే ప్రజాస్వామ్యం పరిరవిల్లుతుందని. నేటి యువత రాజకీయాలపై ఆసక్తి చూపాలని తెలిపారు భారత దేశ యువత యువకులు ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చంద్రావు పాండురంగారావు తో పాటు పలు అసోసియేషన్ల బాధ్యులు రామచంద్రరావును పూలమాలలో శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సమ్మేళనంలో డాక్టర్ జాస్తి సుబ్బారావు బిజెపి నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు చల్లా శ్రీలత రెడ్డి అక్కిరాజు యశ్వంత్ కనగాల వెంకటరామయ్య, జుట్టు కుండ సత్యనారాయణ. నూనె సులోచన కనగాల నారాయణ, నాగాచారి డాక్టర్ రంగాచారి డాక్టర్ రాఘవరావు బొలిశెట్టి కృష్ణయ్య, ఓరుగంటి కిట్టు,న్యాయవాది ఎస్ ఆర్ కె మూర్తి ,మేకల వెంకట్రావు నీల సత్యనారాయణ,పందిరి నాగిరెడ్డి, ముత్తినేని సైదేశ్వర రావు, చెన్నకేశవరావు బిజెపి నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు పట్టణ ప్రముఖులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో 42% రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

**- రాష్ట్ర ప్రజలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం-**
**- కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం ప్రజలు సుభిక్షంగా ఉన్నారు- చింత కవిత.**



కోదాడ, జూలై 15( నిజం చెపుతాం )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని కోదాడ మాజీ ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఆమె నివాస గృహంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశం లో పాల్గొని మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ మాయమాటలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చి ప్రజలను నీకు ఇబ్బందులకు గురి చేస్తూ విస్మరించారని ఆమె తెలిపారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రజలు రాష్ట్రం సుభిక్షంగా ఉందని గుర్తు చేశారు రాష్ట్రంలో రైతులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు రాష్ట్రంలో మహిళలకు స్వేచ్ఛ లేదని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో కూడా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలమైందని తెలిపారు ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించి వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెట్టి సురేష్ నాయుడు సిమ్మిరాల మాజీ పిఎసిఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్ ,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శీలం సైదులు ,ఎర్రవరం టిఆర్ఎస్ ఇంచార్జి వేమూరి మాధవరావు, మండల కో ఆప్షన్ నెంబర్ ఎస్కే ఉద్దండు ,పట్టణ యువజన అధ్యక్షులు ఇమ్రాన్ ఖాన్, మహిళా పట్టణ అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ,పట్టణ మరియు గ్రామ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన పిల్లుట్ల రఘు



హుజూర్ నగర్ జులై 15 నిజం చెపుతాం న్యూస్ పిల్లుట్ల రఘు మాట్లాడుతూ రసూల్ ఇక లేడు హుజూర్ నగర్ లో మసీదు లో గానీ ,పేదవారికి కానీ ప్రతి ఒక్కరికి సమస్య వచ్చింది అంటే రసూల్ ముందుండి కొట్లాడి రఘు అన్న మనం ఇది చేయాలి అని చెప్పి మసీదులో వాటర్ ప్లాంట్ , ఇఫ్తార్ విందులకి కానీ , మరణించిన వారికి, నూతన వధూవరులకి, ఆరోగ్యం బాగా లేనివారికి ఇలా ప్రతి ఒక్కరికీ ముందుండి సహాయం చేయించే రసూల్ అన్న మరణించడం నమ్మలేని నిజం. ఇలాంటి మంచి వ్యక్తిని కోల్పోవడం రేపటి నుండి మన మధ్య లేడు అనడం చాలా బాధాకరం.రసూల్ కుటుంబ సభ్యులకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటది అని భరోసా ఇచ్చి ఈ రోజు ఖర్చు నిమిత్తం 10000 ఆర్థిక సహాయం చేయడం జరిగింది అలానే మిత్రుడు పులి సైదులు మాతృమూర్తి పులి పద్మ పార్థివ దేహానికి పూలమాలవేసి 5000ఆర్థిక సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నెమ్మొజుసాయి వీర్లా అంజి కొల్లపూడి చంటి నేరెళ్ల సాయిరాం తదితరులు పాల్గొన్నారు

# దాచారం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం.

**- పశు పోషణ రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి.**

నేరేడుచర్ల, జులై 15(నిజం చెపుతాం న్యూస్):వ్యవసాయ మార్కెట్ కమిటీ నేరేడుచర్ల సూర్యాపేట జిల్లా ఆధ్వర్యంలో దాచారం గ్రామం నేరేడుచర్ల మండలం నందు తేదీ 16.07.2025 బుధ వారం రోజున ఉదయం 6:00 గంటలకు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించబడును. దాచారం గ్రామ రైతులు ఇట్టి ఉచిత పశు వైద్య శిబిరమును దాచారం గ్రామము లో గల పశు పోషకులు వినియోగించుకోవలసినదిగా నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి సన్నీ సమావేశంలో తెలిపారు సకాలంలో గ్రామ రైతులందరూ ఉచిత పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరారు.

# భూమికి శుభాంశు శుక్లా.. స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ

యాక్సియం-4 మిషన్ విజయవంతం కావడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. అంతరిక్ష కేంద్రం నుంచి శుభాంశు శుక్లా సహా నలుగురు వ్యోమగాములతో కూడిన వ్యోమనౌక కాలిఫోర్నియా సమీపంలోని సముద్రంలో దిగింది. ఈ సందర్భంగా మోదీ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు.అంతరిక్షం నుంచి భూమికి తిరిగి వచ్చిన గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాను స్వాగతించే భారత ప్రజల్లో తాను కూడా ఒకడినని ఆయన పేర్కొన్నారు. శుభాంశు శుక్లా తన అంకితభావం, ధైర్యం, మార్గదర్శక స్ఫూర్తి ద్వారా కోట్లాది మందికి ప్రేరణ ఇచ్చారని ప్రశంసించారు. ఇది భారత మానవ సహిత అంతరిక్ష మిషన్ గగన్‌యాన్ దిశగా మరో ముందడుగు అని ఆయన అభివర్ణించారు.

# ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టాలి





## - నేరస్తులకు శిక్ష పడే విధంగా అధికారులందరూ కృషి చేయాలి
## - డయల్ 100 నకు ఫోన్ రాగానే స్పందించి బాధితులకు అండగా నిలబడాలి
## - నెలవారీ నేర సమీక్షా సమావేశం
## - జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూలై 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు.కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని అన్నారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి వంటి మత్తు పదార్థాలు,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో పతకాలు పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని అభినందించారు.వర్టికల్స్ వారీగా ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని సిఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు అవార్డు లభించడం జిల్లాకు గర్వకారణం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూలై 15 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి జిల్లాకు నేషనల్ జియోస్పేషియల్ ప్రాక్టీషనర్ అవార్డు ఈ నెల 17న ఐఐటీ బాంబేలో అవార్డు అందుకోనున్న జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ జీఐఎస్ ద్వారా గ్రామీణ సమస్యల పరిష్కారానికి మార్గదర్శకంగా నిలిచిన విశిష్ట కృషికి గౌరవంగా ఈ ఆవార్డు అందుకుంటున్నారు.



# ఆలేరు రైల్వే స్టేషన్‌లో డ్రగ్స్‌పై ఆకస్మిక తనిఖీలు





ఆలేరు జూలై 15 (నిజం చెపుతాం) రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు మత్తు పదార్థాల అక్రమ రవాణాను నిరోధించేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు రైల్వే స్టేషన్‌లో పోలీసులు,ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీలను ఆలేరు సీఐ కొండలరావు,ఎక్సైజ్ సీఐ దీపిక ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మీడియాతో మాట్లాడుతూ వరంగల్ నుండి సికింద్రాబాద్ వైపు వెళ్లే ఈస్ట్ కోస్ట్ మరియు వరంగల్ ప్యాసింజర్ రైళ్లను ఆలేరు స్టేషన్ వద్ద ఆపి ప్రయాణికుల బ్యాగుల తనిఖీలు చేపట్టాం.ఈ తనిఖీల్లో డ్రగ్స్,గంజాయి వంటి ఎటువంటి మత్తు పదార్థాలు లభించలేదని తెలిపారు.తాజా కాలంలో యువత మత్తుపదార్థాలకు బానిసలవుతున్నారని,వారు చదువులపై దృష్టి సారించాలని సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,స్టేషన్లలో అనుమానాస్పదంగా ప్రవర్తించే వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఈ తనిఖీలలో ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది,ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.ఇలాంటివే తరచుగా నిర్వహిస్తూ డ్రగ్స్ రవాణాపై కఠినంగా ఎదుర్కొంటామని అధికారులు స్పష్టం చేశారు.

# కన్వీనర్‌గా ఎన్నికైన సుధీర్ కుమార్‌కు ఘన సన్మానం

ఆలేరు జూలై 15 (నిజం చెపుతాం) ఇటీవలి కుమ్మరి సంఘం మండల ఎన్నికల్లో ఏకగ్రీవంగా మండల కన్వీనర్‌గా ఎన్నికైన సాయి గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గంగాదారి సుధీర్ కుమార్‌కు ఘన సత్కారం.బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఆలేరు టౌన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సుధీర్ కుమార్‌ను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన పుట్ట మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ సుధీర్ కుమార్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా మాత్రమే కాకుండా ఓ నిబద్ధత గల సామాజిక కార్యకర్తగా గ్రామస్థాయిలో విశేష సేవలు అందిస్తున్నారు.అలాంటి వారికి మండల కన్వీనర్ పదవి లభించడం



గర్వకారణం.బీఆర్ఎస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు భవిష్యత్తులో సముచిత స్థానం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్లు...

## - తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్.



తుర్కపల్లి, జులై 15(నిజం చెపుతాం) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఆధ్వర్యంలో ఇల్లు లేని అర్హులైన లబ్ధి దారులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలనే దృఢ సంకల్పంతో ప్రజాపాలన ప్రభుత్వం ముందడుగు వేసిందని అర్హులైన వారందరికీ ఇళ్ల తో పాటు రేషన్ కార్డులు కూడ అందజేస్తున్నమని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ పేర్కొన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఇటీవల 17 ఇండ్లు మంజూరై నిర్మాణాలు సైతం ప్రారంభించగా మరో ముగ్గురు లబ్ధి దారులకు మంజూరు పాత్రలు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో బాగంగా 6 గ్యారెంటీల అమలుతో పాటు పేద ప్రజల కోసం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆలేరు నియోజక వర్గంలో అర్హులైన ప్రతి నిరు పేద కుటుంబంకు ఇండ్లు,రేషన్ కార్డులు ఇవ్వాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టిందని కొనియాడారు గత పది సంవత్సరాల బీ ఆర్ ఎస్ పాలనలో ఒక్క ఇల్లు కాని ఒక్క రేషన్ కార్డు కాని ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు.ప్రజా పాలన ప్రభుత్వ%శీ% వచ్చిన్న 15 నెలల్లోనే సుమారు 15 వందల కోట్ల రూపాయలతో ఆలేరు నియోజక వర్గంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నని అన్నారు.ఆలేరు నియోజక వర్గం ప్రజల చిరకాల ఆకాంక్ష అయినా సాగు,త్రాగు నీటి రిజర్వాయర్ గంధమల్లను 700 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయబోతున్నట్లు అదేవిధంగా హరిజన,గిరిజన,బడుగు బలహీనవర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు 200 కోట్ల రూపాయలతో తుర్కపల్లి మండలంలోని రాంపురం గ్రామంలో ఇంటి గ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు,యాదగిరి గుట్ట పరిధిలో మెడికల్ కళాశాల నిర్మానంకు 183 కోట్లు,యాదగిరి గుట్ట దేవస్థానం డేవలప్ మెంట్ కు 100 కోట్లు, ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మనంకు 50 కోట్లు,నూతనంగా ఏర్పాటైన మూట కొండూర్ మండల ప్రభుత్వ భవనాలు నిర్మాణం కోసం 10 కోట్లు మంజూరు చేయించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న కు ధక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి నర్సింలు,కారో బార్ స్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధ్యానబోయిన బొందయ్య,కొడారి పరమేశ్,జెరిపోతుల చంద్రయ్య,బూత్ అధ్యక్షుడు గాజె మల్లేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ధ్యానబోయిన ప్రవీణ్,నాయకులు గ్రామస్తులు,దార్ల దుర్గయ్య, ఎండీ,జమీల్,కోట రామయ్య,ఆవుల ఎల్లయ్య, పల్లపు రుక్మయ్య, తదితరులతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వికలాంగుల కుటుంబానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదరణ

## - మార్కండేయ నగర్‌లో 50 బస్తాల సిమెంట్ పంపిణీ

ఆలేరు జూలై 15 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి మార్నింగ్ వాక్‌కు ఇటీవల విచ్చేసిన ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఆలేరు పట్టణంలోని మార్కండేయ నగర్,ఏడవ వార్డులో నివసిస్తున్న వికలాంగ దంపతులు గుజ్జ కుమార్ కుటుంబాన్ని ఆదుకునే నిమిత్తంగా,అడగకుండానే 50 బస్తాల నాణ్యమైన సిమెంటును అందజేస్తానని హామీ ఇచ్చారు.ఆ హామీ ప్రకారం నేడు వారి ఇంటి నిర్మాణ నిమిత్తం 50 బస్తాల సిమెంట్‌ను వారి కుటుంబానికి స్వయంగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా గుజ్జ కుమార్ మాట్లాడుతూ గత పదేళ్ల ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కోసం నా పేరు వచ్చినా,నాకు వచ్చిన ఇంటిని డబ్బులు తీసుకొని ఇతరులకు అమ్ముకోవడం జరిగింది.నేడు మా దుస్థితిని గమనించి బీర్ల ఐలన్న మాకు సహాయం అందించారు.ఇందిరమ్మ ఇల్లు



మంజూరైంది.పైగా అడగకుండానే 50 బస్తాల సిమెంట్ ను ఇచ్చారు.అందుకు ఆయనకు నా హృదయపూర్వక ధన్యవాదాలు అని చెప్పారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంఏ.ఎజాస్,నాయకులు కూళ్ల నరసింహులు,అంగిడి ఆంజనేయులు,జట్ట సిద్దులు,ఎగ్గిడి రవి,ఆలేటి పాండు,కాసుల భాస్కర్,రాపోలు విక్రమ్,పాము అనిత రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లాల్జీ దేశాయ్ జన్మదిన వేడుకలు

## - పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో అనాధాశ్రమంలో దుప్పట్లు పండ్లు పంపిణీ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 15(నిజం చెపుతాం)కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ గారి జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా అనాధ ఆశ్రమం వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్డు దుప్పట్లు పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ ముదిరాజ్ మాట్లాడుతూ...రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వంలో మంగళవారం రోజు భువనగిరి పట్టణం మున్సిపాలిటీలో వృద్ధుల ఆశ్రమంలో పేదలకు పండ్లు బ్రెడ్డు బెడ్ షీట్స్ పంపించేసినం సందర్భంగా భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో సేవాదళ్ ఇంప్లిమెంట్ అన్ని రాష్ట్రాల తిరుగుతూ...బూత్ స్థాయి కమిటీలు మండల స్థాయి కమిటీలు జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు మరియు భారతదేశంలో గుజరాత్ బీహార్లో ఎన్నో కార్యక్రమాలు సేవ దళ్ నిర్వహించారు రాబోయే రోజుల్లో బీహార్ గుజరాత్ ఎన్నికల కోసం సేవలలు ముందుండి పోరాటం చేస్తున్నాం కష్టపడుతూ పార్టీ కోసం సిద్ధాంతం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కోసం ముందుండి సేవాదళ్లను నడిపించే నాయకుడు ఈరోజు అన్ని రాష్ట్రాల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసినారు మతతత్వ బిజెపి పార్టీ గద్దె దించే వరకు హార్నేషన్ లు కష్టపడుతూ ఉన్నారు. స్వతంత్ర పోరాటంలో హిందుస్థాన్ సేవాదళ్ ఏర్పాటుచేసి బ్రిటిష్ వారిని తరిమికొట్టే ఊహ రచనలు చేసినారు. ఆరోజు పండిత్ జవహర్లాల్ నెహ్రూ ప్రధాని స్వతంత్రం కోసం ఎన్నో పోరాటాలలో సుభాష్ చంద్రబోస్ సేవాదళ్ విభాగంలో పని చేసినారు స్వతంత్రం వచ్చినంక సేవాదళ్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్.ఎస్.ఆర్.డి కార్ నారాయణ సుబ్బారావు కాంగ్రెస్లో విలియం చేసినారు అప్పటినుంచి ఇప్పటివరకు సేవాదళ్ పార్టీ అనుబంధ సంస్థల కొనసాగుతుంది ఆ రోజుల్లో ఇందిరాగాంధీ గాని రాజీవ్ గాంధీ గాని ఎన్నో కార్యక్రమాలు నిర్వహించింది సేవాదళ్ శిక్షణ పొందినారు ప్రతి కార్యకర్త పార్టీ మారే సమస్య ఉండదు. ఈరోజుల్లో పార్టీ సిద్ధాంతాలు తెలియకుండా పార్టీలో అన్ని పదవులు పార్టీ కోసం సేవదల్లో శిక్షణ పొందండి పార్టీ సిస్టం జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వందేమాతరం ధ్వజ్గీత్ జాతీయగీతం జెండా ఎగరేసే ముందు జెండా సిస్టం తెలియజేస్తాం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు నాయకత్వంలో పార్టీ సంక్షేమ పథకాలు ఇవాళ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇందిరమ్మ ఇండ్ల లోన్ కార్యక్రమం జరుగుతుంది. 200 యూనిట్ల కరెంటు



బిల్లు మాఫీ ఉచితంగా కరెంటు ఉత్పత్తి చేస్తున్నాం రైతులకు రుణమాఫీ ఇవాళ అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు యనమల రేవంత్ రెడ్డి నాయకత్వంలో 60 వేల ఉద్యోగాలు గడిచిన 16 నెలల్లో భర్తీ చేసిండు నిరుద్యోగులకు అవకాశం కల్పించిండు రాబోయే రోజుల్లో ఇంకెన్నో కార్యక్రమాలు ప్రజలకు మేలు జరిగే కార్యక్రమాలు ఇవాళ రేషన్ కార్డులు పంపి కార్యక్రమం జరుగుతుంది. రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మా భువనగిరి పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్లో సందర్భాలలో నేషనల్ హైవే లో భువనగిరి ప్రాంతంలో సింగనగూడం అలాగే ఎయిమ్స్ హాస్పటల్ దగ్గర అండర్ ప్రోస్ లేకపోవడంతో యాక్సిడెంట్స్ కాకుండా ముందుండి పోరాటం చేసిన నాయకులు ఇవాళ టెండర్ ప్రాసెస్ కూడా జరిగింది పనులు జరుగుతాయి భువనగిరి ఎంపీ.చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో హెచ్ఎండినిధులతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు బోనగిరి టౌన్ గాని మండలాలు గాని అభివృద్ధి కొరకు పోరాటం చేస్తుండు కాబట్టి ప్రతి మండల టౌన్ బూత్ స్థాయి కమిటీలతో పటిష్ట ప్రస్తామని రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారి నాయకత్వంలో పని చేస్తామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ సుబ్బుర్ సినిమాస్ సేవాదళ్ మండల నాయకులు బత్తిని జితేందర్ మాజీ కౌన్సిలర్ డిఎన్ చారి భువనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు ఠాగూర్ ప్రకాష్ జనరల్ సెక్రెటరీ వేషాల ఉమా కాంత్ సోమ రవీందర్ రెడ్డి నరసింహా ఎండి జానీ లక్ష్మీనారాయణ స్వామి ధర్మకర్త కానుగంటి ప్రేమ్ కుమార్ రాజేష్ రాజశేఖర్ జల్తారాజు సురేందర్, రాజు గౌడ్,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: సిపిఐ డిమాండ్

ఆలేరు జూలై 15 (నిజం చెపుతాం) భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆలేరు మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు సిపిఐ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ఆలేరు పట్టణంలోని బీరప్ప గుడి సమీపంలో ఉన్న భూములను పేదలకు ఇంటి స్థలాలుగా కేటాయించాలి.అలాగే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి,పేదల జీవిత స్థితిని మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.యువ మహిళలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందించాల్సిందిగా,అలాగే పెన్షన్ లేని పేదలకు తగిన ఉపాధి భరోసా కల్పించాలన్నారు.అలేరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు కేటాయించాలని సిపిఐ పార్టీ




డిమాండ్ చేసింది.ఈ సమావేశంలో తుమ్మల నాగమణి,భాగ్యమ్మ,జంగ సరల,లక్ష్మి,చంద్రకళ,అరుణ,రేఖ,ఉమా తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక ఇంధన%శీ% ఆధా చేసిన,ఇద్దరు డ్రైవర్లకు ప్రోత్సాహకంగా..నగదు పురస్కారం

రామగుండం జూలై 15,( నిజం న్యూస్) గోదావరిఖని డిపో మేనేజర్ ఎం.నాగభూషణంజూన్ నెలకు 2025 గాను,అత్యధిక ఇందన ఆదా చేసిన గోదావరిఖని డిపోకు చెందిన ఇద్దరు డ్రైవర్లు యం.ఎల్. నారాయణ,ఎ.శ్రీనివాస్ లు ఎంపిక కాబడిన వీరికి ప్రోత్సాహకంగా నగదు పురస్కారంతో..సన్మానం చేయడం జరిగింది.ఇందులో ఎం.ఎల్.నారాయణ, స్టాఫ్ నంబర్ : 320662 నెల మొత్తం లో 7852 కి.మీ నడిపి 1200 లీటర్ల డీజిల్ వినియోగించి 5.69 టార్గెట్ కె.ఎం.పి.ఎల్ కు గాను.. 6.54 కె.ఎం.పి.ఎల్ సాధించి 108 లీటర్ల డీజిల్ అనగా..10,260 రూ. డీజిల్ పొదుపు చేసినాడు. అలాగే,ఎ.శ్రీనివాస్,స్టాఫ్ నంబర్ : 322869 నెల మొత్తం లో 7973 కి.మీ నడిపి 1598 లీటర్ల డీజిల్ వినియోగించి,4.70 టార్గెట్ కె.ఎం.పి.ఎల్ కు గాను 4.99 కె.ఎం.పి.ఎల్ సాధించి,99 లీటర్ల డీజిల్ అనగా ..9,405 రూ. డీజిల్ పొదుపు చేసినాడు.ఇందన సామర్థ్యాన్ని పెంపొందించడం డ్రైవర్ల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతున్నది.జూన్ నెలలో అత్యుత్తమ ఇందన పొదుపు చేసిన,డ్రైవర్లు మిగిలినవారికి ఆదర్శంగా నిలిచారు.వారి కృషి సంస్థకు గణనీయమైన, మొత్తంలో ఇంధనాన్ని ఆదా చేయడంలో సహాయ పడిందిఈ




అభినందన కార్యక్రమం డిపోలోని ఇతర సిబ్బందికి కూడా స్పూర్తి నిచ్చి, భవిష్యత్తులో మరింత మెరుగైన పనితీరును కన బరచడానికి ప్రోత్సాహాన్ని ఇస్తుంది.సంస్థ లక్ష్యాలను సాధించడంలో..ప్రతి ఉద్యోగి కృషి ఎంతో ముఖ్యం అని, ఉద్యోగులకు డిపో మేనేజర్ సూచించడం జరిగినది.ఇట్టి కార్యక్రమంలో యం.నాగభూషణం,డిపో మేనేజర్,కె. గీతాకృష్ణ,అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్), యం.సంధ్యారాణి, అసిస్టెంట్ ఇంజినీర్ (మెకానికల్) మరియు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి..మరింత వేగం పెంచేందుకు మున్సిపల్ కార్యాలయంలో..సమీక్ష సమావేశం


రామగుండం జులై 15,(నిజం న్యూస్)రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి మరింత వేగం అందించేందుకు మున్సిపల్ కార్యాలయంలో..జరిగిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ తో కలిసి,అనేక కీలక విషయాలపై చర్చించారు.ఈ సమావేశంలో..ప్రతి డివిజన్ స్థాయిలో చేపట్టవలసిన రోడ్ల మరమ్మతులు,వీధి లైట్స్ బిగింపు,డ్రైనేజ్ వ్యవస్థ పునరుద్ధరణ, పారిశుధ్యం,పచ్చదనం మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధిపై తగిన ఆదేశాలు జారీ చేయడమైంది.ప్రతి డివిజన్లో అభివృద్ధి పనులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రజలకు నిత్యావసర సదుపాయాలు,మౌలిక వసతుల కల్పన ప్రాధాన్యతనివ్వాల్సిన అవసరం ఉందనిఈ దిశగా,రామగుండం మున్సిపల్ పరిధిలోని ప్రతి డివిజన్లో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రధానంగా..రహదారుల విస్తరణ మరియు మరమ్మతులు: పలు కాలనీల్లో రహదారులు చాలా దుర్వస్థితిలో ఉన్నందున,కాంక్రీట్ రోడ్లు,బిటుమిన్ రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని సూచించారు.వీధి లైట్లు మరియు ఎలక్ట్రికల్ మౌలిక వసతులు:అన్ని డివిజన్లలో సౌరశక్తితో నడిచే వీధి లైట్లు ఏర్పాటు చేయాలని,పాత లైట్లను తిరిగి బదిలీ చేయాలని ప్రతిపాదించారు.డ్రైనేజ్ వ్యవస్థ పునరుద్ధరణ: వరదలు,వర్షపు నీటి నిల్వ నివారణకు అనుకూలంగా ఉండేలా మౌలికమైన డ్రైనేజీ పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.పచ్చదనం మరియు పారిశుధ్యం:ప్రతి డివిజన్లో పార్కులు,చెట్ల పెంపకం,వ్యర్థాల పారదర్శక నిర్వహణపై దృష్టి పెట్టాలని తెలిపారు.అధికారులపై సమీక్ష..ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ కూడా మాట్లాడుతూ,ప్రభుత్వ నిధులను



సమర్థవంతంగా వినియోగించుకోవడానికి అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని తెలిపారు.ప్రతిపాదించిన పనులపై టెండర్లు వేగంగా పిలవాలని,పనులు నాణ్యతతో పూర్తి అయ్యేలా పర్యవేక్షణ కూడా పెంచాలని సూచించారు.ప్రజల భాగస్వామ్యం, విజన్ 2026:రామగుండం అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమని,2026 నాటికి రామగుండాన్ని అభివృద్ధి పరంగా మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వ లక్ష్యాలు ఉన్నాయని ఎమ్మెల్యే చెప్పారు.ప్రజల నుంచి వచ్చే సూచనలకు, ఫిర్యాదులకు స్పందిస్తూ సమగ్ర ప్రణాళిక అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు.రామగుండం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని,అభివృద్ధి పనులు ప్రజల సహకారంతో వేగంగా,పారదర్శకంగా పూర్తవుతాయన్న నమ్మకంతో ఎమ్మెల్యే ప్రెస్ మీట్ ముగించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులతో పాటు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు ఉన్నారు.

# అనుమతులు తక్కువ నిర్మాణాలు ఎక్కువ

జూలై 15(నిజం చెపుతాం) జడ్చర్ల మండలంలోని పోలేపల్లి గ్రామంలో అనుమతులు తక్కువ నిర్మాణ పనులు ఎక్కువ అన్నట్లు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. మండల పరిధిలోని పోలేపల్లి గ్రామ శివారులో గల సెజ్ జడ్చర్ల ప్రాంతంలో మహబూబ్నగర్ పట్టణానికి చెందిన ఎంఎ వాహిద్ అనే వ్యక్తి పోలేపల్లి గ్రామానికి చెందిన దళితులతో మాయమాటలు చెప్పి తక్కువ ధరకు ప్రభుత్వం ఇచ్చిన ప్లాట్లను కొనుగోలు చేసి అందులో ప్రభుత్వానికి , గ్రామపంచాయతీకి గండి కొట్టే విధంగా మండల ఎం.పీ ఓ , పంచాయతీ కార్యదర్శి కనుసైగల్లో అనుమతులు కొంత నిర్మాణం ఎక్కువ ఉన్నట్లు పనులు నిర్వహిస్తున్నారు. సెజ్ జెడ్ సమీపంలో దళితులతో వాహిద్ 228 చదరపు గజాల భూమిని కొనుగోలు చేసి అందులో కంపెనీలలో పనిచేసే కార్మికులకు అద్దె కు ఇచ్చేందుకు రూములను నిర్మిస్తున్నారు. 228 గజాలలో ప్రభుత్వ అనుమతి గ్రౌండ్ ఫ్లోర్లో పార్కింగ్ మిగతా రెండు అంతస్తులలో రూములను నిర్మించుకునేందుకు పర్మిషన్ తీసుకోవడం జరిగింది. కానీ ప్రస్తుతం అక్కడ పార్కింగ్ ప్లేస్ లో కూడా గదులను నిర్మించి మూడు అంతస్తుల వరకు భవనాన్ని నిర్మించడం జరిగింది. అనుమతులు ఒక రకంగా నిర్మాణ పనులు ఒకరకంగా ఉండడంతో మండల ఎంపీఓ ను ఈ విషయమై సంప్రదించి వివరణ కోరగా ఆమె తమకు ఎలాంటి సంబంధం లేదని అది కేవలం మూడ వాళ్ళకు సంబంధమని తెలియజేశారు. గ్రామంలో






నిర్మాణ పనులను మూడ చూసుకుంటే మండల పరిధిలో ఎం.పీ ఓ, సరోజ.పంచాయతీ కార్యదర్శి. లక్ష్మీనారాయణ గౌడ్.ఏం పని చేస్తారని ప్రజలు అంటున్నారు. ఈ అక్రమ నిర్మాణం విషయంలో పంచాయతీ కార్యదర్శి ఎలాంటి సమాధానం ఇవ్వడం లేదు కావున సంబంధిత అధికారులు చొరవ చూపి ఈ యొక్క అక్రమ నిర్మాణ పనులను నిలిపివేయ వలసిందిగా గ్రామస్తులు కోరుచున్నారు.

# నర్సరీదారులకు నర్సరీ చట్టం యొక్క నియమ నిబంధనలపై అవగాహన సదస్సు

మహబూబాబాద్, జూలై.15. (నిజం న్యూస్) మంగళవారం మహబూబాబాద్ రైతు వేదిక మిరప, కూరగాయల నర్సరీదారులకు జిల్లా ఉద్యాన %ు% పట్టు పరిశ్రమ శాఖ, జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. నర్సరీదారులు నియమ నిబంధనల ప్రకారం నర్సరీలను నిర్వహించాలని సూచించారు నర్సరీలలో పలు మేలైన యాజమాన్య పద్ధతులు, సూచనలు, మరియు నర్సరీ నియమ నిబంధనలు పాటించాలి. రైతుల అంగీకారం తెలిపిన రకాలను, పేరు గాంచిన రకాలను, వ్యవసాయ శాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల నారును పెంచాలి. నర్సరీ చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటించాలి. ఆరుబయట (ఓపెన్ ఫీల్డ్స్ లో) నారును పెంచవద్దు. .నర్సరీ లైసెన్స్ లేకుండా నర్సరీ నుండి మిరప, కూరగాయలు మొదలైన నారు అమ్మవద్దు, కొనవద్దు నర్సరీ నియమ నిబంధనలు పాటించని వారి పై నకిలీ విత్తనాలు, నారు పోసిన వారి పై %ూణ ాాష్% పెట్టి జైలుకు పంపబడును, జరిమానా కూడా విధించబడును ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలి. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం,




పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలి ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన %ు% పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న, ఇంచార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి ఏ. శ్రీనివాస్, , ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. బి. క్రాంతి కుమార్, కే.వి.కె. మల్యాల, డా. కె. నాగరాజు, హెడ్ సైంటిస్ట్, ఉద్యాన పరిశోధన కేంద్రం, మల్యాల, ఎన్. తిరుపతి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి, ఉద్యాన అధికారులు ఎ. జె. శాంతిప్రియదర్శిని, ఆర్.శాంతి ప్రియ, బి.మానస, కార్యాలయ సూపరింటెండెంట్ ఆర్. శ్రీనివాస రావు, వ్యవసాయ విస్తరణ అధికారులు సాయి ప్రకాష్, పున్నమి, నర్సరీదారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గురువారం వాహనాల వేలం

గూడూరు ప్రతినిధి జులై 15 నిజం చెబుతాం గూడూరు మండలం లో గురువారం రోజున ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు వివిధ కేసులలో సీజ్ చేయబడిన వాహనాలకు మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ సమక్షంలో బహిరంగ వేలం వేయబడుతుంది. ఈ వాహనాలు వివిధ కేసులలో అనగా నల్ల బెల్లం, నాటు సారాయి రవాణా కేసులలో పట్టుబడినటువంటి ఒక అశోక్ లేల్యాండ్ వాహనం, ఒక ఆటో, 8 రోడ్ వర్తి ద్విచక్ర వాహనాలు, మిగతా స్క్రాప్ ద్విచక్ర వాహనాలు కలవు. వేలంలో పాల్గొనదలచిన వారు స్వతహాగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ గూడూరు నందు ఉంచబడినటువంటి వాహనాలను చూసి, బహిరంగ వేలంలో పాల్గొనగలరు. వాహనాలకు వేలంలో పాల్గొనే వారు వాహనం ధరలో సగం రూపాయలను ఈఎండి గా, ఒక్కొక్క



వాహనానికి విడివిడిగా గురువారం ఉదయం 10 గంటల లోపు చెల్లించి వేలంలో పాల్గొనాల్సిందిగా ఎక్సైజ్ సిఐ తెలిపారు

# గీత కార్మికులకు రక్షణ కవచం కిట్టు పంపిణీ చేసిన,ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్

రామగుండం జూలై 15, (నిజం న్యూస్) పెద్దపల్లి జిల్లా,అంతర్గాం మండలం ముర్మూర్ గ్రామంలో గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్ శిక్షణ కార్యక్రమం నిర్వహించి,తదనంతరం కిట్ లను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ...గీత కార్మికులు చెట్లు ఎక్కే క్రమంలో,దిగే క్రమంలో ప్రమాదాలు జరగకుండా,ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు కాటమయ్య రక్షణ కవచం కిట్ ఉపయోగకరంగా ఉంటుందని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో..ఎక్సైజ్ కానిస్టేబుళ్లు రఘు, రాజు,శ్రావణ్,గీత ట్రైనర్లు జాగిరి అంజి గౌడ్,పొన్నం వెంకటేష్ గౌడ్,కాట రవీందర్ గౌడ్,బత్తిని శ్రీనివాస్ గౌడ్,గోలి వాడ గౌడ సంఘం అధ్యక్షులు కోల రామ్మూర్తి గౌడ్, ముర్మూర్ గౌడ సంఘం అధ్యక్షులు మాదాసు చంద్రమౌళి,బూరుగు రవి గౌడ్,మద్ది రామ్



గౌడ్.అంతర్గాం,వివిధ గ్రామాల గీత కార్మికులు పాల్గొన్నారు.

# టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకున్న, అన్ని పనులు వెంటనే చేయాలి ఎమ్మెల్యే

రామగుండం జులై 15, (నిజం న్యూస్) టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకున్న అన్ని పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలని, రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశించారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా..మంగళ వారం ప్రదాన రహదారి డివైడర్ లో..మొక్కలు నాటిన అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో.. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)%ు% కమిషనర్ (ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ తో సమావేశం అయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో స్థానిక సంస్థ ఎన్నికలు రానున్న దృష్ట్యా కోడ్ కంటే ముందే శంఖుస్థాపన చేసుకున్న అన్ని పనులు పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని పని చేయాలని అన్నారు . ఏక కాలంలో వివిధ చోట్ల జరుగుతున్న అభివృద్ధి పనులు పర్యవేక్షించేందుకు ఇంజనీరింగ్ అధికారులు వేర్వేరు బృందాలుగా వెళ్లాలని అన్నారు.డివిజన్ లోని చిన్న చిన్న వీధులలో రోడ్ల నిర్మాణంపై దృష్టి సారించాలని అన్నారు.కొత్తగా రామగుండం నగర పాలక సంస్థలో విలీనమైన లింగాపూర్ వైపు పరిశ్రమల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్న%శీ%దున అన్ని రకాల మౌళిక వసతుల కల్పించడానికి సన్నాహాలు చేయాలని అన్నారు.రాజీవ్ రహదారితో పాటు, నగరంలో అన్ని వీధి దీపాలు వెలిగేందుకు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు.ఆర్ %ు%బి తో పాటు,ఇతర విభాగాలు చేపడుతున్న పనులను కూడా త్వరితగతిన నాణ్యతతో పూర్తయ్యేలా నగర పాలక సంస్థ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.వన మహోత్సవంలో నాటిన అన్ని మొక్కలు సజావుగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామన్,తదితరులు పాల్గొన్నారు.



# ఆషాడమాసం గోరింటాకు వేడుకలు

జడ్చర్ల జులై 15 ( నిజం చెపుతాం ) ఆషాడ మాసం పురస్కరించుకొని మైదాకు ప్రకృతిలో ఆరోగ్యమే మహాభాగ్యం మైదాకు ఆకుతో అలాగే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు మైదాకుతో చేతులకు అలంకరించుకున్నారు అలంకరణతో మైదాకు ని పెట్టుకోవడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందని చెబుతున్నారు మైదాకులో బోలెడు ఔషధ గుణాలు దాగి ఉన్నాయి ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే చర్మ సమస్యలను తగ్గించుకోవడం అంతేకాకుండా ఆషాడమాసంలో మహిళలు ఈ సాంప్రదాయాన్ని పాటించడం ఆనందం మహిళలు అందరూ పంచుకున్నారు ,చైతన్య రెడ్డి ఆధ్వర్యంలోజరుపుకోవడం జరిగింది



# కాంగ్రెస్ పార్టీ కోసం త్యాగం చేస్తూ, సర్వస్వం కోల్పోయిన,ధనియాకులకు, నామినేటెడ్ పదవి కల్పించాలని వేడుకలు

**- కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు వినతి.**

గార్ల, జులై 15, నిజం న్యూస్: – కాంగ్రెస్ పార్టీ కొరకు దాదాపు పాతిక సంవత్సరాల నుండి త్యాగం చేస్తూ, ఆస్తులు కోల్పోయి, కమ్యూనిస్టులకు, నక్సలైట్లు, వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్బంధం వహిస్తూ సర్వస్వం కోల్పోయిన, పార్టీ అభివృద్ధి కొరకు ఎనలేని కృషి చేస్తూ, సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పిటిసి, అసెంబ్లీ పార్లమెంటు, ఎమ్మెల్సీ, ఎన్నికల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక ఓట్లు తెప్పించిన ఘనత ఉన్న తనకు ఉందని, రాష్ట్ర నామినేటెడ్ పోస్టులో ఏదో ఒక పదవి ఇవ్వాలని,గార్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు దయాకుల రామారావు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్, పాడి,యువజన శాఖ మంత్రివర్యులు వాకాటి శ్రీ హరి, ఖమ్మం విచ్చేసిన సందర్భంగా కలసి ధనియాకుల రామారావు వినతిపత్రం అందజేశారు.రామారావు గత ఆరు నెలల నుండి కాంగ్రెస్ జాతీయ నాయకులకు, రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి నటరాజన్ కు మరియు రాష్ట్రంలోని ముఖ్య మంత్రి, క్యాబినెట్, మినిస్టర్లకు, ఉభయ ఖమ్మం,



వరంగల్ జిల్లాలోని మంత్రులకు, కాంగ్రెస్ నాయకులకు అందరికీ కలిసి నిత్యం వినతి పత్రాలు దాదాపు అందిస్తూనే ఉన్నారు. చూడాలి, ?, కాంగ్రెస్ పార్టీ మరి ధనియాకుల రామారావు నామినేటెడ్ పదవి లభిస్తుందా లభించదా, వేచి చూద్దాం. అని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎదురుచూస్తున్నట్లూ, కొంతమంది తెలిపారు.

# భువనగిరి పట్టణంలో 700 సర్వే నెంబర్ కబ్జాకు గురవుతున్న పట్టించుకోని అధికారులు

**- పట్టణ కార్యదర్శి,మాజీ కౌన్సిలర్ మాయ కృష్ణ**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 15(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని 700 సర్వే నెంబర్లు 2005లో పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి ప్లాట్లు ఇవ్వడం మరిచారు. వారం రోజుల నుండి పట్టాదారులు పట్టా సర్టిఫికెట్ పొందిన వారు ఆ స్థలం దగ్గరికి వెళ్తే అధికారులు పోలీసులు వచ్చి గుడిసెలను తగలబెట్టడం జరిగింది.గుడిసెలు ఖాళీ చేస్తే మీ స్థలాన్ని మీకు లేఅవుట్ చేసి ఇస్తామని నెలరోజులు సమయం అడిగారు గుడిసెలు ఖాళీ చేసి వారం రోజులు అవుతున్న ఇంతవరకు అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. మరల వారం రోజులు చూసి పేదలను సేకరించి గుడిసెలు వేసి జాగా ఇచ్చి ఐదు లక్షలతో ఇండ్ల నిర్మాణం చేపట్టేంత వరకు ఈ పోరాటం ఆగదు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆమట్టిని అమ్ముకోకుండా భూమి కబ్జా గురి కాకుండా పేద ప్రజలందరికీ



లేఅవుట్ చేసి ఇళ్ల స్థలాలు ఇచ్చి వారికి ప్రభుత్వమే ఇండ్ల నిర్మాణం చేపట్టాలని సిపిఎం పట్టణ కమిటీ తెలియజేస్తున్నది.ఈ కార్యక్రమంలో పట్టణం కమిటీ కార్యవర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య,వల్లాస్ అంజయ్య,కొత్త లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ఘనంగా తిర్లాపురం తండాలో సీత్ల పండుగ వేడుకలు.

గార్ల,జూలై 15, నిజం న్యూస్: గార్ల మండలంలో తిర్లాపురం గ్రామంలో నిర్వహించిన సీత్ల భవాని మాత తిర్లాపురం తండాలోనీ పండుగ ఘనంగా నిర్వహించారు.తండా నాయక్ మాలోత్.బాలాజీ నాయక్,కారో బార్ భూక్య,లక్ష్మణ్ నాయక్ అధ్వర్యంలో ఆడవారు,మగవారు,యువకులు, పెద్దమనుషులు సీత్ల పండుగ, సోమవారం నాడు ఉత్సవంలో పాల్గొన్నారు. మాలోత్ బాలాజీ నాయక్ మాట్లాడుతూ, పాడి పశువులు పంట పైర్లు, సమృద్ధిగా పండాలని, తండాలో ఉన్నటువంటి, పెద్దలు ముసలి వాళ్లు, పిల్ల జల్ల సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని అన్నారు. ప్రపంచం మొత్తం పచ్చగా ఉంటూ విశ్వశాంతి కోసము సప్త భవాని మాతలను కొలిచే గిరిజన బంజారాల ఆరాధ్య దైవం శీతల భవాని అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిచ్చ్య నాయక్, బానోత్ మాంగ్య, జయరాం,చిన్న లాల్ సింగ్, ఆలియా,పుల్ సింగ్ లాల్ సింగ్ భూక్య శంకర్, భూక్య.బద్రు,పాలిత్య శంకర్, నెహ్రూ



రమేష్, అమర్ సింగ్,బానోత్.బాబురావు,రాంలాల్ ,యువకులు కిశోర్, భూక్య. ప్రసాద్,శేఖర్,శివాజీ వినోద్,మాలోత్. శాంతి కుమార్,మరాంలాల్,విజయ్, ప్రసాద్,మెహన్ లాల్,తేజిత్ తదితరులు,తండావాసులు పెద్ద ఎత్తున తండా నివాసులందరూ పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ మాతా పోల్కమ్మదేవి దేవాలయంలో ఆషాఢ మాస పూజలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 15 ( నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా కేంద్రం పల్ల బుజుర్గ్ జంగిడిగడ్డలో ఉన్న శ్రీ శ్రీ మాతా పోల్కమ్మదేవి దేవాలయంలో మంగళవారం భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు ఆషాడ మాసంప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసి తదనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అన్నదానానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నదానానికి క్వింటాల్ బియ్యాన్ని అందజేసినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. అమ్మవారి దేవాలయంలో జరిగిన పూజలకు వందలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులతో పాటు ఫౌండేషన్



సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, శివరాజ్, ఎం.సంతోష్, నందుకుమార్, మన్నె గోపాల్, నాగురావు, కృష్ణ యాదవ్, అనిల్, శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


# శ్రీ శ్రీ మాతా పోల్కమ్మదేవి దేవాలయంలో ఆషాఢ మాస పూజలు.

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 15 ( నిజం చెపుతాం) నారాయణపేట జిల్లా కేంద్రం పల్ల బుజుర్గ్ జంగిడిగడ్డలో ఉన్న శ్రీ శ్రీ మాతా పోల్కమ్మదేవి దేవాలయంలో మంగళవారం భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు ఆషాడ మాసంప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు చేసి తదనంతరం భక్తులకు అన్నదానం చేశారు. అన్నదానానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అన్నదానానికి క్వింటాల్ బియ్యాన్ని అందజేసినట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. అమ్మవారి దేవాలయంలో జరిగిన పూజలకు వందలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులతో పాటు ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, శివరాజ్,





ఎం.సంతోష్, నందుకుమార్, మన్నె గోపాల్, నాగురావు, కృష్ణ యాదవ్, అనిల్, శ్రీనివాస్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


# పేద మహిళలు సభ్యులుగా కొత్త స్వశక్తి సంఘాలు ఏర్పాటు చేయాలి..





రామగుండం జూలై 15,(నిజం న్యూస్)పేద మహిళలు సభ్యులుగా కొత్త స్వశక్తి సంఘాలు ఏర్పాటు చేయాలని రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకట స్వామి అన్నారు.వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా,రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో.. మంగళవారం నిర్వహించిన పలు కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్డు లోని మహిళా స్వశక్తి భవన్ లో నిర్వహించిన స్టేక్ హోల్డర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సంఘాలలో చేరడం వలన ప్రభుత్వ పథకాల ద్వారా, ప్రయోజనం పొంది పేద మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు.సంఘాలలో చేరిన మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలను వివరించారు. అంతకుముందు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ప్రజా మరుగు దొడ్డి ని పరిశీలించారు. ఆవరణ పరిశుభ్రం చేయించారు. అనంతరం గౌతమి నగర్ కంపోస్ట్ యార్డ్ లో కొనసాగుతున్న వాల్ ఆర్ట్ పెయింటింగ్స్ పరిశీలించారు.డప్పు చప్పుళ్లతో రమేష్ నగర్ లో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై ఇంటింటా అవగాహన కల్పించారు.ఎన్ టి ఆర్ నగర్ లోని మురుగు నీటి కాలువలో పూడిక తొలగింపు కార్యక్రమాన్ని కూడా పర్యవేక్షించారు.లక్ష్మీ నగర్ లోని వీధి వ్యాపారులకు పి ఎం స్వనిధి పథకం గురించి వివరించారు.ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి,నాగ భూషణం, కిరణ్,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్,వార్డు అధికారులు,మెప్మా టి ఎం సి మౌనిక,సి ఓ లు ఊర్మిళ,శ్వేత, శమంతకమణి,మెప్మా ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రహిస్తున్న యువకుడి అరెస్ట్

శేరిలింగంపల్లి, జులై 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – రాంచంద్రాపురం వేరే రాష్ట్ర%శీ% నుండి గంజాయి తీసుకు వచ్చి విక్రహిస్తున్న యువకుడిని రాంచంద్రాపురం పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక రాష్ట్ర%శీ%, బీధర్, ఇంటి నెంబర్ 3/20, మన్నాళ్లి,,ఆరాద్ కు చెందిన ఖాజా మియా కొడుకు కురేషి షబ్బీర్ అలీ (21) ఒడిషా నుండి 8 కేజీ ల గంజా ను తీసుకు వచ్చి రామచంద్రాపురం ఏరియాలో కొంత మంది కస్టమర్ లకు అమ్మడానికి రాగా పారగన్ చెప్పుల కంపనీ, ఇక్రిశాట్ ముందర రామచంద్రపురం పోలీస్ వారు పట్టుకొని గంజాయి, నిందితుని మొబైల్ పోన్ ను స్వాధీనం చేసుకొని నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు



తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

రాజపేట,జూలై15(నిజంచెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు రాజపేట మండలంలో ఆకస్మికంగా సందర్శించారు. మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల పైలట్ గ్రామమైన బూరుగుపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి లబ్ధిదారులకు తగు సూచనలు ఇచ్చారు.ఇళ్లు నిర్మించుకునేందుకు కావలసిన ఇసుక, సిమెంట్,కంకర మరియు మేస్త్రి కూలీల ధరలు తహసీల్దార్,యంపిడిఓ సూచించిన ధరలకే లబ్ధిదారులు రేట్లు కట్టించాలని తెలిపారు. త్వరితగతినఇళ్ల నిర్మాణం నిర్మాణం పూర్తి చేయాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కూతల నాగవేణి,ఎంపీఓ కిషన్ గారు,హౌసింగ్ ఏఈ కోటయ్య,పంచాయతీ



కార్యదర్శి జ్యోతి తదితరులు ఉన్నారు.

# గోల్కొండ శ్రీ జగదాంబిక మహాంకాళీ (ఎల్లమ్మ తల్లీ) అమ్మవారి హుండీ లెక్కింపు...

**- 3,70,152/- ఐదు, ఆరువ పూజలకు హుండీ ద్వారా వచ్చిన ఆదాయం: ఆలయ ఈవో వసంత...**

గండిపేట్, జూలై 15 (నిజం చెపుతాం): గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) అమ్మవారి హుండీ ని మంగళవారం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆలయ ఈవో వసంత తెలిపారు. హుండీ లెక్కింపులో 3 లక్షల 70వేల 152 రూపాయలు ఐదు,



ఆరవ పూజకు వచ్చిన భక్తులు హుండీలో వేసిన రూపాయలని పేర్కొన్నారు. ఇప్పటివరకు అమ్మవారికి ఆరు పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటివరకు అమ్మవారి హుండీని మూడు సార్లు లెక్కించినట్లు మొత్తం 10 లక్షల 27వేల 068 రూపాయలు హుండీ ద్వారా వచ్చినట్లు ఈవో తెలిపారు. హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ అధికారులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామంలో అలరించిన కూచిపూడి నృత్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 15, (నిజం చెబుతాం)ఉప్పల్ మినీ శిల్పారామం లో నిర్వహిస్తున్న ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ వారి "థెమటిక్ ఎక్సహిబిషన్" సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. వెదురు బుట్టలు, మట్టి పాత్రలు, కుండలు, జ్యూట్ బాగ్స్, దార్రిస్, బిద్రీ క్రాఫ్ట్, జారీ జర్దోసి హస్తకళా ఉత్పత్తులు ఎంతగానో ఆకట్టుకుంటున్నవి. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఈరోజు శ్రీమతి విజయ దత్త గారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఝుమ్ ఝుమ్, భో శంభో, నారాయణాచ్యుత, తక్కువేమి మనకు, రామాయణ శబ్దం, జనుత శబ్దం, ప్రభుమ్ ప్రాణనాథాం, సౌందర్య లహరి అంశాలను అవంతిక, దేవిక, హంసిని, జాహ్నవి, రక్షిత, అనుశ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.




# ప్రభుత్వ కార్యాలయాలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు..

నాగారం జులై 15.నిజం చెపుతాం నాగారం మండలం ఏర్పడి 9 సంవత్సరాలైన కూడ కిరాయి ఇండ్లలో, ఇరుకు గదులతో, 3 కిలోమీటర్ ల పరిధిలో ఉండడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైన మండల ప్రజలకు నేటి ప్రభుత్వం మండల పరిషత్ కార్యాలయం కు 4.కోట్లు,



తహసీల్దార్ కార్యాలయం కు 3:75 కోట్లు,పోలీస్ స్టేషన్ కు 3:50 కోట్లు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మంజూరు చేయడం తో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు..ఈ సందర్భంగా మండల కేంద్రం అయిన నాగారం కాంగ్రెస్ పక్షాన, ప్రజల పక్షాన ఒక ప్రకటన లో కృతజ్ఞతలు తెలిపారు

# ఉపాధ్యాయులను యధావిధిగా కొనసాగించాలి



తలమడుగు జులై 15 (నిజం చెపుతాం ప్రతినిధి ) : ఉపాధ్యాయుల సర్దుబాటు లో భాగంగా కాజ్జర్ల ప్రాథమిక పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయుల సర్దుబాటు వల్ల విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అందువల్ల సర్దుబాటు మానుకొని తిరిగి టీచర్లను యధావిధిగా కొనసాగించాలని కాజ్జర్ల గ్రామస్తులు డిమాండ్ చేశారు మంగళవారం అడిషనల్ కలెక్టర్ కు మరియు విద్యాశాఖ అధికారులను కలిసి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా గ్రామస్తులు తెలియజేస్తూ ప్రాథమిక పాఠశాల లో ఆరుగురు ఉపాధ్యాయులు ఉండగా ముగ్గురుని సర్దుబాటు చెయ్యడం వల్ల విద్యార్థులకు భవిష్యత్ కు తీవ్ర నష్టం జరుగుతుంది అని ఉపాధ్యాయులను నమ్మి గ్రామం లోని ప్రజలు తమ పిల్లలను ప్రైవేట్ స్కూల్స్ నుండి ప్రభుత్వ స్కూల్ లో చేర్పించడం జరిగిందని మెరుగైన విద్య బోధన నడుస్తున్న ఈ తరుణం లో ఉపాధ్యాయుల సర్దుబాటు వల్ల పాఠశాల మీద నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉంది అందువల్ల పేద విద్యార్థుల భవిష్యత్ గురించి ఆలోచన చేసి తక్షణమే ఉపాధ్యాయుల సర్దుబాటును ఆపివేసి తిరిగి ఉపాధ్యాయులను కొనసాగించాలని లేని పక్షం లో గ్రామస్తులు అందరు కలసి నిరాహార దీక్ష చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమం లో గ్రామస్తులు అమ్మ పాఠశాల చైర్మన్ కిష్టమ్మ బారస నియోజకవర్గ అధికార ప్రతినిధి మెట్టె కిరణ్ కుమార్ డి యస్ స్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు అగ్గిమల్ల గణేష్ అగ్గిమల్ల గంగన్న దేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు పనుల తనిఖీ- అవగాహన కార్యక్రమాలు చేపట్టిన మున్సిపల్ అధికారులు







## - 100 రోజుల ప్రణాళికలో భాగంగా 12వ వార్డులో విస్తృత కార్యక్రమాలు

ఆలేరు జూలై 15 (నిజం చెపుతాం)కమిషనర్ మరియు డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ సూచనలతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు ఆలేరు మున్సిపాలిటీ 12వ వార్డులో విస్తృతంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా తడి మరియు పొడి చెత్త వేరు చేయడం పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఇంటింటికీ వెళ్లి క్లీన్ అలేరు లక్ష్యంతో సమాచారాన్ని పంచారు.అలాగే కొత్తగా ఇంటి నంబర్లు విధించబడిన ఇండ్లకు భువన్ సర్వే చేపట్టారు.సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై సూచనలు,జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.తదుపరి భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమమైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులు ప్రత్యక్షంగా సందర్శించి,పనుల పురోగతిని సమీక్షించారు అవసరమైన మార్గదర్శకాలు కూడా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్,మేనేజర్,వార్డు ఆఫీసర్లు,పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు...

## - చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్.
## - అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిసిఎల్ఏ.



ఏటూరునాగారం(ములుగు) జులై15 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్కుమార్తెలిపారు.మంగళవారం సిసిఏల్ఏ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ,రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఫైల్ ప్రాసెస్ మొత్తం ఆన్లైన్ పద్ధతి లో ప్రొసీజర్ ప్రకారం మాత్రమే నిర్వహించాలని, త్వరలో దరఖాస్తు పెండింగ్ ఎక్కడ ఉన్నది చెక్ చేసుకునే అవకాశంప్రజలకుకల్పించనున్నట్లు పేర్కొన్నారు. హై కోర్టు నుంచి వచ్చే తీర్పు మేరకు సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం వాటిని మినహాయించి మిగిలిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, తహసిల్దార్ విజయ భాస్కర్, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గోన్నారు.

# పిల్లల బాల్యం నుంచే కంప్యూటర్ విద్యపై పట్టు సాధించాలి




## - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 15 (నిజం చెపుతాం)మంగళవారం ఉదయం కొత్తకోట మున్సిపాలిటీలోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పెద్దమందడి మండలంలోని మనిగిల్ల గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి 3-5వ తరగతి విద్యార్థులకు నేర్పిస్తున్న కృత్రిమ మేధస్సు శిక్షణ తరగతులను కలెక్టర్ తనిఖీ చేశారు. కంప్యూటర్ పై విద్యార్థులు చేస్తున్న లెక్కలను నిశితంగా పరిశీలించారు.జిల్లాలో ఎన్ని పాఠశాలల్లో కృత్రిమ మేధస్సు (ఎ.ఐ) శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు? ఎన్ని కంప్యూటర్లు ఉన్నాయి?ఎంతమంది విద్యార్థులు నేర్చుకుంటున్నారు అనే వివరాలను జిల్లా విద్యా అధికారిని వివరాలు అడిగారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఒకే ప్రాంగణంలో ఉన్న 11 పాఠశాలల్లో 3-5 వ తరగతి విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు డి. ఈ ఓ తెలిపారు. అదేవిదంగా 6 నుంచి 12వ తరగతి కె .జి.బి.వి, మోడల్ స్కూల్ విద్యార్థులకు ఖాన్ అకాడమీ కంప్యూటర్ శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు. కంప్యూటర్ శిక్షణ ఇస్తున్న అన్ని పాఠశాలల్లో ఇంటర్నెట్ సమస్య లేకుండా నాణ్యమైన ఇంటర్నెట్ కనెక్షన్ తీసుకోవాలని, విద్యార్థులు కృత్రిమ మేధస్సు శిక్షణ తీసుకునేటప్పుడు హెడ్ సెట్ తప్పకుండా పెట్టాలని సూచించారు. ప్రతి విద్యార్థికి ఇచ్చిన యూజర్ ఐ.డి ఎవరి ఐ.డి వారే వాడేవిధంగా చూడాలని సూచించారు.పదవ తరగతి లెక్కల సబ్జెక్ట్ బోధించడానికి ప్రత్యేకంగా రూపొందిచిన హ్యాండ్ బుక్ విద్యార్థులకు అందరికీ ఇచ్చారా? హ్యాండ్ బుక్ ప్రకారం లెక్కల పాఠాలు బోధిస్తున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని, ఈ సంవత్సరం లెక్కల సబ్జెక్ట్ లో ఒక్క విద్యార్థి ఫెయిల్ కావడానికి వీలులేదని సూచించారు.అనంతరం అక్కడే కొత్తగా నిర్మిస్తున్న పాఠశాల అదనపు గదుల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణం నిర్ణిత గడువు లోగా పూర్తి చేసేవిధంగా చూడాలని కాంట్రాక్టర్ కృష్ణా రెడ్డిని సూచించారు.జిల్లా విద్యాశాఖ అధికారి మమ్మద్ అబ్దుల్ ఘని,కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, పెద్దమందడి తహసీల్దార్ సరస్వతి,సి.యం.ఓ మహానంది, ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# సక్రమంగా బ్యాంకు రుణాలు చెల్లించి వడ్డీ

## - రాయితీ పొందిన ములుగు జిల్లా.స్వయం సహాయక సంఘాల మహిళలు.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు)జులై15 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా లోని మహిళా స్వయం సహాయక సంఘాల కు బ్యాంకు రుణాలు సక్రమ చెల్లింపుల ద్వారా పొందిన వడ్డీ రాయితీ వివరములు ఆర్థిక సంవత్సరం 2023 -2024 నకు గానుహొ పొందిన రూ. 3.26 కోట్ల రూపాయలు 4409 సంఘాలకుహొ వడ్డీ రాయితి పొందడం జరిగినదని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏప్రిల్, 2024 నుండి జనవరి, 2025 వరకుహొూ. 8.97 కోట్లహొూపాయలు 5, 233 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగిందని, ఫిబ్రవరి, మార్చి, 2025 వరకు రూ. 1.91 కోట్లహొూపాయలు 5308 సంఘాలకు వడ్డీ రాయితి పొందడం జరిగిందని, ఇందిరా మహిళా శక్తి సంబరాలలో బాగంగా 10.88 కోట్ల రూపాయలు వడ్డీ రాయితీ అందచేయడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కన్నాయిగూడెం వైద్యాధికారి డాక్టర్ అభినవ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం.



ఏటూరునాగారం(ములుగు)జులై15 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఈ శిబిరంలో జ్వరంతో బాధపడుతున్న రోగులను పరిశీలించి, మలేరియా ఆర్డీటీ పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు పంపిణీ చేయబడినది. అంతేగాక, దోమ కాట్ల నివారణ మరియు లార్వా నియంత్రణ చర్యల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించబడింది.

ఇందులో భాగంగా ఇంటింటి సర్వేకూడానిర్వహించబడింది. ఈ సందర్భంగా ఒక ప్రసూతి తర్వాతి కేసును గుర్తించి, ఆమెకు బిడ్డకుతినిపించాల్సిన తల్లిపాలు ప్రాముఖ్యత, సక్రమంగా పిల్లలను పెంచే విధానాలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించబడింది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారితో పాటు హెల్త్ ఎడ్యుకేటర్ సుజాత, ఆస్పిరేషనల్ బ్లాక్ కోఆర్డినేటర్ రవీష్, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్, మరియు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# లింగంపేట్ గ్రామంలో వికలాంగుల సమావేశం

## - జులై 27న వికలాంగుల సమస్యలపై చలో రాజన్న సిరిసిల్ల జిల్లా



చందుర్తి జులై 15(నిజం న్యూస్):మంగళవారం రోజు చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో వికలాంగుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో కానాపురం లక్ష్మణ్ మాదిగ ఎం ఎస్ పి అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు 6000 పెన్షన్ పెంచుతామని అలాగే ఇతర చేయూత పెన్షన్ దారులకు 4000 పెంచుతామని మాట ఇవ్వడం జరిగింది. తీవ్ర అంగవైకల్యం గల వారికి 15000 పెన్షన్ పెంచుతామని, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రధాన 25 డిమాండ్ల పరిష్కరించాలని ఆగస్టు 13న చలో హైదరాబాద్ లో వికలాంగుల మహాగర్జన సభను విజయవంతం చేయుటకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అవుతున్న వికలాంగుల పెన్షన్ విషయంలో గాని చేయూత పెన్షన్ విషయంలో గాని ఇప్పటివరకు ప్రభుత్వంలో ఉన్న మంత్రులు గాని ముఖ్యమంత్రి గాని కాంగ్రెస్ పార్టీ గాని మాట్లాడడం లేదు, కనీసం వీళ్ళ తరఫున ప్రతిపక్షం కూడా ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు అందుకని మందకృష్ణ మాదిగ 20 నెలలు వేచి చూసిన తర్వాత వికలాంగులకు చేయూత పెన్షన్ దారులకు ఒంటరి మహిళలకు పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 13న హైదరాబాదులో వికలాంగుల మహాగర్జనను పెట్టడం జరుగుతుంది. అందుకు వికలాంగులు, చేయూత పెన్షన్ దారులు పెద్ద ఎత్తున ఐక్యతగా నిలబడి మందకృష్ణ మాదిగ కి అండగా ఉందాం మన పెన్షన్లను సాధించుకుందాం, ప్రతి గ్రామము నుండి పెద్ద ఎత్తున జూలై 27 నాడు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకోవాలని వికలాంగుల పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాలు పిలుపునివ్వడం జరుగుతుంది. సిరిసిల్లలో జరిగే వికలాంగుల జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులు మందకృష్ణ మాదిగ వస్తున్నారు. ప్రతి ఊరు నుండి పెద్ద ఎత్తున వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి మనకున్న సమస్యల మీద ఆ సభలో చర్చించుకుని ప్రభుత్వానికి తెలిసే విధంగా మన పోరాటాన్ని బలోపేతం చేసుకుందామని పిలుపునివ్వడం జరుగుతుంది. తప్పకుండా జూలై 27 నాడు రాజన్న సిరిసిల్ల జిల్లాకు అన్ని మండలాల నుంచి గ్రామాల నుంచి జిల్లా కేంద్రం నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో వికలాంగులు కొత్తపెల్లి సత్తయ్య, గుడిసె రాజయ్య, చందనం శ్రీనివాస్, సంకోజ్ శేఖర్ఇరుమల ఎల్లయ్య, ఆకుల రమ బోడ పట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ బడి పిల్లలకు కుర్చీలు పంపిణి చేసిన ఎన్నారై



చందుర్తి జులై 15(నిజం న్యూస్): చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో మంగళవారం అంగన్వాడీ పిల్లలకు ఎన్నారై అంబిరీ రాజు టీచర్ పుష్ప లత ఆధ్వర్యంలో 25 కుర్చీలు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎన్నారై రాజు మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం వారు పిల్లలకు ప్రాథమిక విద్య పరిజ్ఞానం కల్పిస్తున్నారు. గర్భిణీ స్త్రీలకు పోషకాహారాలు అందించడమే కాకుండా ఎన్నో అమూల్య సేవలు ప్రజలకు అందిస్తున్నారు. ప్రభుత్వమే కాకుండా ప్రజలు కూడ స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు అక్కడి పరిస్థితులను బట్టి చేస్తే బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రైమరీ ఉపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్వాడీ సిబ్బంది మంజుల, గ్రామ యువకులు అంబిరీ మహేష్, రామోజీ, విద్యాసాగర్, పాల్గొన్నారు.


# ఏదుల ప్రభుత్వ పాఠశాల లో ఉడికి ఉడకని అన్నం తింటున్న విద్యార్థులు..

## - పాఠశాల విద్యార్థుల ఆవేదన..



ఏదుల మండలం రిపోర్టర్ జూలై 15 (నిజం చెపుతాం)ఏదుల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో రాళ్లు ఉడికి ఉడకని అన్నం మాడిపోయిన అన్నం పిల్లలకు తింటున్నారు. భోజనం సరిగా లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పదో తరగతి విద్యార్థులు వారి యొక్క భోజనం గురించి చెప్పడం జరిగింది. చెబితే తిడతారేమో అని భయంతో అలాగే తింటున్నాం అని విద్యార్థులు చెబుతున్నారు.

# ఎమ్మార్వో ఆఫీస్ లో చీకటి పడ్డ తర్వాత రిజిస్ట్రేషన్లు...





**- సమయపాలన పాటించని అధికారులు**
**- జల్సాలకు మరిగిన అధికారులు**
**- దర్జాగా కూల్ డ్రింక్స్ బజ్జీలు తినుకుంటూ రిజిస్ట్రేషన్లు చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్..**

ఏదుల మండలం రిపోర్టర్ జూలై 15 (నిజం చెపుతాం)ఏదుల మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ లో సాయంత్రం 6:30 తర్వాత రిజిస్ట్రేషన్లు మొదలు పెడుతున్న ఎమ్మార్వో,ఉదయం పూట రిజిస్ట్రేషన్లు చేయడం లేదు సాయంత్రం ఆరు తర్వాతనే రిజిస్ట్రేషన్ అవుతున్నాయని ప్రజలు చెబుతున్నారు.ప్రజలు దూర ప్రాంతాల నుంచి ఏదుల మండలం కేంద్రానికి రావడానికి బస్ సౌకర్యం కూడా చాలా అరుదు,వాళ్ళు వెళ్లడానికి బస్సు సౌకర్యం ఉండదు, పక్క గ్రామాల నుంచి వచ్చేవారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.రాత్రి 10 గంటల వరకు రిజిస్ట్రేషన్లు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు వాపోతున్నారు.ఎమ్మార్వో తంబు చేసి వెళ్ళిపోతున్నారు.రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి వచ్చిన వారితో కూల్డ్రింక్స్ బజ్జీలు తెప్పించుకొని అక్కడే కూర్చొని దర్జాగా తింటున్న అధికారులు. మహిళ అటెండర్ లను కూడా 10 గంటల వరకు ఆఫీసులో పని చేయించుకుంటున్నారు. ఏదుల మండలం ఎమ్మార్వో పై కంప్యూటర్ ఆపరేటర్ పై ఉన్నతాధికారులు చర్య తీసుకోగలరు.

# నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ..





**- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 15 (నిజం చెపుతాం)దేవరకద్ర నియోజకవర్గంలో గురకొండ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, బీసీ కమ్యూనిటీ హాల్,సిసి రోడ్ల నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ. జి. మధుసూదన్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకుని దీవించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు, అధికారంలోకి వచ్చిన వెంటనే గత బిఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం చేసిన ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక 48 గంటల్లోనే ఆరు గ్యారంటీల్లో రెండింటిని (మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 10 లక్షల ఆరోగ్యశ్రీ బీమా పెంపు)అమలు చేశామన్నారు. అదేవిధంగా రూ.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ను అందిస్తున్నట్లు గుర్తు చేశారు.రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామని, సన్న బియ్యం ఇస్తున్నామని, త్వరలో వరి ధాన్యానికి సంబంధించిన బోనస్ ను వేస్తామని తెలియజేసారు.రాష్ట్రంలోని మహిళలపై భారం పడకూడని తమ ప్రభుత్వం భావిస్తోందని.. ఇందులో భాగంగానే మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేసేలా నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు, అందులో భాగంగా స్వయం శక్తి మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నామని... ఇందిరా మహిళా శక్తి పేరుతో వినూత్నమైన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి మహిళాలను లక్షాధికారులుగా, కోటీశ్వరులుగా చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు.గత పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని, కానీ మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని అన్నారు.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట





**- వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 15 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలోనీ ఆర్ జి గార్డెన్ లో మంగళవారం నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు కనివిని ఎరుగని రీతిలో జరిగాయి.జిల్లా నలుమూలల నుంచి మహిళలు అశేషంగా తరలివచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు.ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళల ఆర్థిక స్వావలంబనకు పెద్ద పీఠ వేయడం జరుగుతుందన్నారు.ఒకప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ రాజశేఖర్ రెడ్డి మహిళలకు పవల వడ్డీ రుణాలు అందించిందని,గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో మహిళలకు పావులా వడ్డీ రుణాలు అందించలేకపోయిందన్నారు.తిరిగి ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిందన్నారు.రాష్ట్రంలో మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మొదటి సంతకం చేశారన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమే కాకుండా బస్సులకు యజమానులను చేసేందుకు రాష్ట్రంలో మహిళా సంఘాలకు 1000 బస్సులను ఇవ్వడం జరిగిందన్నారు.అందులో భాగంగా వనపర్తి జిల్లాకు ఆరు బస్సులు వచ్చాయని ఇప్పుడు ఒక్కో బస్సు ద్వారా నెలకు రూ.69 వేలు అద్దె రూపంలో మహిళా సంఘాలకు ఆదాయయం సమకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పీసీసీ సభ్యులు శంకర ప్రసాద్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, పెబ్బేరు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత,మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి,మండల సమాఖ్య అధ్యక్షులు సంధ్యారాణి, నిర్మల, స్వప్న, ఇందిరా, మహేశ్వరి, శాంతమ్మ, శ్రీలత రెడ్డి, ధనలక్ష్మి కాంగ్రెస్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ట

# అభినయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియ సేవలు...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జులై 15 :-ఈ ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి బొందగుంట గ్రామానికి చెందిన కాకినాడ వాసి ఈ వ్యక్తికి సంబంధించి ఎవరూ లేరు తన భార్య తప్ప తను కూడా ఒక చిన్న హోటల్లో పనిచేసుకుంటూ ఇద్దరు బ్రతుకుతున్నారు సడన్గా ఇతను చనిపోవడంతో ఏం చేయాలో తెలియక బోరును ఏడుస్తుంటే సర్పవరం పోలీస్ వారు కొంచెం వీరికి సహాయం చేయండి అని ఫోన్ చేయడంతో కన్న కొడుకుల లాంటి అభినయ ఫౌండేషన్ ముందుకొచ్చి ఈ యొక్క కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అంతేకాకుండా ఆ పెద్దావిడకి పెన్షన్ వచ్చే బాధ్యత కూడా తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా అభినయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మట్టపర్తి శ్రీధర్ సిద్దు మాట్లాడుతూ ఇటువంటి అనాధలకు మేము ఎప్పుడో తోడుగా ఉంటామని పరాయివాడిలా కాకుండా కన్నబిడ్డల సేవలు అందిస్తామని చెప్పడం జరిగింది అంతేకాకుండా ఈ యొక్క కార్యక్రమానికి సాయపడ్డ ప్రతి ఒక్కరికి మరియు పోలీసువారికి మా యొక్క ధన్యవాదాలు తెలియజేయడం కూడా జరిగింది....

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జ్ వి.రజని**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 15 (నిజం చెపుతాం)మంగళవారం ఘనపూర్ మండలంలోని సోలిపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ , బాల్య వివాహాల నిర్మూలన చట్టం, మోటార్ వెహికల్ యాక్ట్, పోక్సో యాక్ట్, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు.కార్యక్రమంలో పానల్ లాయర్ కృష్ణయ్య, మండల విద్యాధికారి మరియు ప్రధానోపాధ్యాయుడైన జయశంకర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, పాల్గొన్నారు. అదేవిధంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు పారా లీగల్ వాలంటీర్లు అయిన అహ్మద్ మరియు రాజేంద్ర కుమార్ లు పెద్దమందడి మండలంలోని మోజెర్ల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు చట్టాల పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లు త్వరగా నిర్మించుకోవాలి..

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 15 (నిజం చెపుతాం)మంగళవారం సాయంత్రం కలెక్టర్ తన ఛాంబర్ లో హౌజింగ్ ఏ. ఈ లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు.మంజూరు పత్రాలు పొందిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణం ప్రారంభించి పూర్తి చేసే విధంగా ఏ. ఈ లు లబ్దిదారులుకు అవగాహన కల్పించాలని సూచించారు.ఇల్లు నిర్మించుకోవడానికి ఆసక్తి చూపని లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఇల్లు నిర్మించుకునే విధంగా అవగాహన కల్పించాలని వారిని ఒప్పించి నిర్మాణం చేపట్టే విధంగా చూడాలన్నారు. ఇప్పుడు మంజూరు పత్రం పొంది ఎంత చెప్పిన ఇళ్లు నిర్మించుకోవడానికి ఇష్టపడకుంటే వారి నుండి కారణాలతో సహా లిఖిత పూర్వకంగా రాయించుకోవాలని, వారి పేర్లు రద్దు చేశాక ఇక భవిష్యత్తులోనూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాదన్నారు. ఇదే విషయాన్ని లబ్ధిదారులకు సైతం వివరించాలన్నారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక ఇబ్బందులు రాకుండా లబ్ధిదారుని తరపున ఎ. ఈ లు ఆన్లైన్ లో లాగిన్ అయి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక అందించాలని సూచించారు.అర్హత లేనివారికి ఎవరికైనా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఉంటే వివరాలు తీసుకొని ఇవ్వాలని హౌసింగ్ పి.డి ను ఆదేశించారు. సంబంధిత వార్డు ఆఫీసర్ పై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మంజూరు అయిన ఇళ్లను గ్రౌండింగ్ చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, పి.డి. హౌజింగ్ విటోభ, ఎ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# సుదీర్ఘకాలం పనిచేసి, పదవీ విరమణ పొందిన ఇద్దరి హెూంగార్డ్స్ కు "చేయూత" విరాళం అందజేసిన కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్, ఐపీఎస్.



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జులై 15:- ఇటీవల పదవీ విరమణ పొందిన మహిళా హెూంగార్డ్ శ్రీమతి సిహెచ్ . భవాని డబ్ల్యూ హెచ్ జి -191 కి జనరల్ హెూం గార్డ్స్ 626 మంది ఒక రోజు జీతం కంట్రిబ్యూషన్ చెయ్యగా, ఆ మొత్తం రూ.4,44,460/- చెక్ రూపంలో విరాళంను ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో కాకినాడ జిల్లా ఎస్పీ అందజేశారు. అదేవిధంగా పదవీ విరమణ పొందిన మరొక హెూంగార్డ్ శ్రీ పి. రామకృష్ణారావు హెచ్ జి - 147 డిప్యూటేషన్ పనిచేస్తున్న 278 మంది హెూంగార్డ్స్ ఒకరోజు జీతం కాంట్రిబ్యూషన్ చేయగా, ఆ మొత్తం రూ. 1,97,380/- చెక్ రూపంలో జిల్లా ఎస్పీ అందజేశారు. పోలీసుశాఖలో హెూంగార్డుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన లేదా ప్రమాదవసాత్తు లేదా అనారోగ్య కారణాలతో మృతి చెందిన హెూంగార్డు కుటుంబాలను ఆర్థికంగా "చేయూత" విరాళం ద్వారా ఆదుకొనేందుకు కాకినాడ జిల్లా హెూంగార్డ్సు విభాగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెూమ్ గార్డ్స్ రిజర్వ్ ఇన్ స్పెక్టర్ శ్రీ ఎం. నరసింహమూర్తి పాల్గొన్నారు.

# శాకాంబరీగా పెద్దాపురం మరిడమ్మ అమ్మవారు....



కాకినాడ జిల్లా పెద్దాపురం నిజం బ్యూరో (రామరాజు ) జులై 15 :- ఆషాఢమాసం సందర్భంగా పెద్దాపురం మరిడమ్మ తల్లి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సుమారు నలభై ఐదు రోజుల పాటు ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ఉత్సవాలలో భాగంగా శ్రీ మరిడమ్మ అమ్మవారు శాకాంబరీ దేవిగా భక్తులకు మంగళవారం దర్శనం ఇచ్చారు. ఆషాఢ మాసం ఉత్సవాల్లో భాగంగా దేవస్థానం ఆధ్వర్యంలో మరిడమ్మ అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు, పండ్లతో అందంగా అలంకరించారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణమంతా కూరగాయలతో అందంగా తీర్చిదిద్దారు. సుమారు పది టన్నుల కూరగాయలను శాకంబరీ ఉత్సవాలకు వినియోగించినట్లు ఈవో విజయలక్ష్మి తెలిపారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు.వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన భక్తులకు దాతల సహకారంతో ఉచిత అన్నప్రసాదం, పిల్లలకు పాలు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నారు.

# దాసుకు పార్టీలో సముచిత గౌరవం..

**- అన్నవితరణ, ఉచిత వైద్య శిబిరం నిర్వహణ...**



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు)జూలై 15:- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసుకు ఎప్పుడు సముచిత స్థానం తగిన గౌరవం ఉంటుందని ఆ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. దాసు జన్మదిన సందర్భంగా ఆయనకు పలువురు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నేతలు కార్యకర్తలు హాజరై భారీ ఎత్తున శుభాకాంక్షలు చెప్పారు. స్థానిక రమణయ్యపేట రోడ్డులో టీడీపీ కాకినాడ రూరల్ పార్టీ కార్యాలయం వద్ద దాసు జన్మదినం సందర్భంగా అన్న వితరణ, ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జన్మదినం సందర్భంగా ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం చాలా ఆనందకరమని వారు వ్యక్తం చేశారు. దాసుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), నిమ్మకాయల చిన రాజప్ప, టీడీపీ నాయకులు చిక్కాల రామచంద్రరావు, పిల్లి అనంతలక్ష్మి, పిల్లి సత్యనారాయణ మూర్తి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, నురుకుర్తి వెంకటేశ్వరరావు, రామదేవు సీతయ్య దొర, దేవి వెంకన్న, మల్లిపూడి వీరు బీజేపీ నాయకులు చిలుకూరి రామ్ కుమార్, ఎనిమిరెడ్డి మాలకొండయ్య, రంబాల వెంకటేశ్వరరావు, గట్టి సత్యనారాయణ తదితరులు హాజరై దాసుకు పూలమాలలు వేసి శాలువాలను కప్పి సన్మానించారు. సుదూర ప్రాంతాల నుంచి హాజరై జన్మదిన శుభాకాంక్షలు చెప్పడం పట్ల వారికి దాసు ధన్యవాదాలు ప్రకటించారు. తన జన్మదినం సందర్భంగా అన్న వితరణ, కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం పట్ల ఏసుదాసు ఆనంద వ్యక్తం పరిచారు.

## క్రైస్తవ స్మశాన వాటిక కోరకు స్థలం కేటాయించాలి



**- మోసా అబ్రహాం.**

కాకినాడ, జులై 15 (నిజం ప్రతినిధి):కాకినాడ రూరల్ తురంగి మహాలక్ష్మి నగర్ పగడాలపేట ప్రాంతాల్లో క్రైస్తవులకు స్మశాన వాటికకు స్థలం కేటాయించి అప్పగించాలని క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ కోరింది .ఈ మేరకు స్టేట్ ప్రెసిడెంట్ పాస్టర్ మోసా అబ్రహాం ఆధ్వర్యంలో పలువురు పాస్టర్లు మంగళవారంకాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీను కలిసి వినతి పత్రం అందజేశారు .ఈ సందర్భంగా స్టేట్ ప్రెసిడెంట్ మోసా అబ్రహాం మాట్లాడుతూ 130 సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు క్రైస్తవులకు కేటాయించిన స్మశానవాటికలో ఇప్పుడి వరకు సమాధి కార్యక్రమంలో జరుగుతున్నాయని గత 15 సంవత్సరాలుగా పాత సమాధులలో ఎముకులను బయటికి తీసి కొత్త సమాధులను చేస్తున్నామని చింతిస్తూ తెలియజేశారుఈ సందర్భంలో రూరల్ ఎమ్మెల్యే నానాజీ స్పందించి తూరంగి పంచాయతీ అధికారులకు ఫోన్ చేసి స్థలం విషయంలో వివరాలు కోరారుఈ విషయంలో సంతోషం వ్యక్తం చేసిన క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ట్రెజరర్ ఎస్ ప్రభాకర్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కె మోజెస్ జె పి ఎఫ్ ప్రెసిడెంట్ జాన్ ప్రసాద్ జె పి ఈ ఎఫ్ జాయింట్ ట్రెజరర్ సలగల విజయ్ కుమార్, పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాబాయి దేశ్ముఖ్ జయంతి



కాకినాడ, జూలై 15 (నిజం ప్రతినిధి): రమణయ్యపేట అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధురాలు దుర్గాబాయి దేశముఖ్ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ సాహిత్య వేత్త డాక్టర్ శిరీష మాట్లాడుతూ రాజకీయ వేత్తగా, విద్యావంతురాలిగా, స్త్రీ జనోద్ధరణ, సంఘసంస్కరణ వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు ఎన్నో సేవలు అందించిన దుర్గాబాయి దేశ్ముఖ్ సేవానిరతి ప్రశంసనీయమని అన్నారు. 1909 జూలై 15న రాజమండ్రిలో జన్మించిన దుర్గాబాయి ఉప్పు సత్యాగ్రహ ఉద్యమానికి నాయకత్వం వహించారని అన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, వివాహాలను చట్టబద్ధం చేయాలని, భరణం, విడాకులు, దత్తత ,మైనర్ పిల్లల సంరక్షణ మొదలైన వాటికి చట్టాల ద్వారా రక్షణ కల్పించారని వివరించారు. వస్త్ర బహిష్కరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాలలో ఆమె చురుకుగా పాల్గొన్నారు అని అన్నారు.వయోజన విద్యావ్యాప్తికి విశేష కృషి చేశారని అన్నారు. 1975లో భారత ప్రభుత్వం ఆమెకు పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందజేసిందని శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి ఆలయ కమిటీ బోనాల జాతరకు వసుళ్ల ...

**- దేవాదాయశాఖ, డిసిపికి ఫిర్యాదు చేస్తాం: కార్వాన్ బి ఆర్ ఎస్ ఇన్చార్జి జీవన్ సింగ్...**

గండిపేట్, జులై 15 (నిజం చెపుతాం): గోల్కొండ బోనాల జాతర కోసం స్థానికంగా శ్రీ జగదాంబిక మహంకాళి (ఎల్లమ్మ తల్లి) ఆలయ కమిటీ వసూళ్లకు పాల్పడినట్లు కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్చార్జి ఠాకూర్ జీవన్ సింగ్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా తాము కెసిఆర్ ప్రభుత్వంలో గోల్కొండ శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి (ఎల్లమ్మ తల్లి) బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని, ఎక్కడ వసూళ్లకు పాల్పడలేదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో గోల్కొండ బోనాల జాతర కోసం ఆలయ కమిటీ సభ్యులు స్థానికంగా కొందరి వద్ద వసూళ్లకు పాల్పడినట్లు ఆయన ఆరోపించారు. ఈ విషయంపై దేవాదాయశాఖ అధికారులతో పాటు స్థానిక డిసిపికి ఫిర్యాదు చేస్తామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. లంగర్ హౌస్ లోని కొందరి వద్ద గోల్కొండ ఆలయ కమిటీ సభ్యులు వసూళ్లకు పాల్పడ్డారని, ఇది సమంజసం కాదని లంగర్ హౌస్ శ్రీ బుజిలీ మహంకాళి దేవాలయం చైర్మన్ గడ్డి చంద్రశేఖర్ ఆరోపించారు. సొమ్మొకడిది... సోకొకడిది... అన్నట్లుగా ఆలయ కమిటీ సభ్యులు వ్యవహరించడం పద్ధతి కాదని ఈ సందర్భంగా ఆయనే ఆవేదన వ్యక్తం చేశారు. గోల్కొండ ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవాలు జరిపినప్పటికిని నాటి నుంచి నేటి వరకు ఎవరు వసూలు చేయలేదని ఆయన చెప్పారు. ఈ ఏడాది వసూలు చేయడం మంచి పద్ధతి కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై దేవాదాయ శాఖ అధికారులతో పాటు డీసీపీకి కూడా ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

# డిగ్రీ అడ్మిషన్లు వెంటనే ప్రారంభించాలి....

**- డిగ్రీ డబల్ మేజర్ విధానం కొనసాగించాలని, అడ్మిషన్లను ఆఫ్లైన్ పద్దతిన నిర్వహించాలని, ఇంటర్న్షిప్ భారాన్ని తగ్గించాలిఎ- ఎస్ ఎఫ్ ఐ డిమాండ్..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జూలై 15 :- డిగ్రీ అడ్మిషన్లు వెంటనే ప్రారంభించాలని, డిగ్రీలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కాకినాడ నగర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది .జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు మాట్లాడుతూ సాధారణ డిగ్రీ విద్యలో ఉన్నత విద్యామండలి తీసుకొస్తున్న మార్పులు విద్యార్థులను గందరగోళంలోకి నెట్టివేస్తున్నాయి.. డబల్ మేజర్ విధానంను ప్రకటించి, అచరణలో దాని లాభనష్టాలను చూడకుండానే రివ్యూ నిర్వహించి సింగిల్ మేజర్ విధానంను కొనసాగించాలని నిర్ణయించారు. సింగల్ మేజర్ విధానం ఇప్పటికే అచరణలో విఫలమైంది. ఫెయిల్ అయిన విధానంను మరల కొనసాగించడం భావ్యం కాదని అన్నారు. ఇది విద్యార్థులు భవిష్యత్తుపై ప్రభావం చూపుతుంది. కావున డిగ్రీ విద్యలో డబల్ మేజర్ విధానంను అమలుపరచాలని డిమాండ్ చేశారు.విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా ఇంకా డిగ్రీ కళాశాలల మొదటి సంవత్సరం ప్రవేశాల ప్రక్రియ మొదలు కాలేదు. దీని వలన ఇంటర్ పూర్తి చేసుకుని డిగ్రీ చేరాలనుకునే విద్యార్థులకు నష్టం జరుగుతుంది. విద్యా సంవత్సరం లేటుగా ప్రారంభం కావడం వలన విద్యాసంవత్సరం మొత్తం లేటుగా నడుస్తుంది. ఇంటర్మీడియట్ పూర్తి అయినా డిగ్రీలో చేరటం ఆలస్యం కావడం వలన కొంతమంది విద్యార్థులు ఇతర కోర్సులకు లేదా డ్రాప్స్ ఔట్స్ మిగిలిపోతున్నారు. కనుక వెంటనే డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా డిగ్రీ ప్రవేశాలు ఆన్లైన్లో ఉండటం వలన ఎక్కువ శాతం సీట్లు ఖాళీగా ఉండిపోతున్నాయి.దీంతో పాటు విద్యార్థులు ఏ కళాశాలలో చేరాలనుకుంటే అక్కడ జాయిన్ అయ్యే అవకాశం ఉండటం లేదు. అదే విధంగా కాలేజీలో చేరిన తర్వాత రోజువారి కాలేజీకి వెళ్లడానికి సుదూర ప్రాంతాలు ప్రయాణం చేయాల్సి వస్తుంది. దీనితోపాటు విద్యార్థి ఎంచుకున్న కోర్సులో జాయిన్ అయ్యే అవకాశాలు తక్కువగా ఉంటున్నాయి. కనుక డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాలు ఆన్లైన్లో కాకుండా అఫ్లైన్లో నిర్వహించాలని కోరారు.ఇంటర్న్షిప్ భారాన్ని తగ్గించి, మైనర్ సబ్జెక్టుకు క్రెడిట్ పాయింట్స్ పెంచాలి. విద్యార్థి




చదువుకు తగ్గట్టుగా ఇంటర్న్షిప్ ఇవ్వాలని, ఇంటర్న్షిప్ చేస్తున్న సందర్భంలో విద్యార్థులకు తగిన స్టైఫండ్ ఇచ్చే విధంగా సంబందిత పరిశ్రమలతో ఒప్పందం చేసుకోవాలని,ముఖ్యంగా ఇంటర్న్షిప్ చేస్తున్న ప్రాంతాలలో విద్యార్థులకు భద్రత ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.వాసుదేవ్, సిహెచ్. సాహిత్, జిల్లా, నగర,కళాశాల నాయకుల కరుణ్, సత్య, తేజ, మహాలక్ష్మి,దిప్తి,అను తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సంసిద్ధులు కావాలి...

**- డాక్టర్ మధుకర్ గుప్తా**

బాపట్ల( నిజం చెపుతాం ) స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సంసిద్ధం కావాలని రాష్ట్రాల ఎన్నికల కమిషనర్స్ చైర్మన్, రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్టాండింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుకర్ గుప్తా తెలిపారు. జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ, పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణపై జిల్లా అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో సమావేశం జరిగింది.ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల నిర్వహణ ఉండాలని మధుకర్ గుప్తా చెప్పారు. పంచాయితీ రాజ్ చట్ట ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి అధికారులు ప్రణాళికల రూపొందించుకోవాలన్నారు. డీలిమిటేషన్, రిజర్వేషన్ అమలు పరిశీలించాలని, ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలన్నారు. రాజకీయంగా ప్రభావితం చేసే అంశాలను మందస్తుగా గుర్తించాలన్నారు. అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకుని పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరి సెల్ ఫోన్ లో వారు స్వయంగా తమ ఓటు హక్కు వినియోగించుకునే అధునాతనమైన సాంకేతికతను అమలులోకి తెస్తే చాలా బాగుంటుందని అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, రాజకీయ ఒత్తిడి లేకుండా ఎన్నికలు నిర్వహించడానికి సమర్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల పరిస్థితులపై సూక్ష్మ పరిశీలన ఉండాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలను అధికారులు అత్యంత బాధ్యతతో వ్యవహరించాలని ఏపీ ఎన్నికల కమిషన్ నీలం సాహ్ని తెలిపారు. బాపట్ల జిల్లాలో 459 గ్రామపంచాయతీలు ఉన్నాయన్నారు. 426 పంచాయతీలకు ఎన్నికలు జరిగాయని, మిగిలినవి కోర్టు కేసుల నేపథ్యంలో నిలిచి పోయాయన్నారు. 4,306 వార్డులు ఉండగా, గత ఎన్నికల్లో గెలుపొందిన వారి అధికారాలు 2026 ఏప్రిల్ ఒకటో తేదీ నాటితో ముగుస్తాయన్నారు. జిల్లా పరిషత్ స్థానాలు గుంటూరు, ప్రకాశం జిల్లాల పరిధిలోనే ఉన్నాయన్నారు. గుంటూరు పరిధిలో 862 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, 57 జడ్పిటిసి స్థానాలు ఉన్నాయన్నారు. ప్రకాశం జిల్లా పరిషత్ పరిధిలో 792 ఎంపీటీసీ స్థానాలు ఉండగా, 57 జడ్పిటిసి స్థానాలున్నాయన్నారు. డిలిమిటేషన్ ప్రక్రియకు ప్రణాళికలు రూపొందించాలని ఆమె సూచించారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ 50 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలు




చేశామని జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ తెలిపారు. జిల్లాలో 12,60,997 ఓటర్లు ఉండగా, అందులో 6,44,171 మంది మహిళా ఓటర్లు, 6,16,826 మంది పురుష ఓటర్లు ఉన్నారన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామన్నరు.ఈ సమావేశంలో డిపిఓ ప్రభాకర్ రావు, గుంటూరు జెడ్పి సీఈవో జ్యోతిబసు, ప్రకాశం జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్డీవో పి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు శక్తి యాప్, గుడ్ టచ్ -బ్యాడ్ టచ్, బాల్య వివాహాలపై అవగాహన కల్పించిన బాపట్ల హెడ్క్వార్టర్ శక్తి బృందం ఎస్.ఐ అనిత

బాపట్ల (నిజం చెపుతాం) మహిళల భద్రతకు శక్తి యాప్ ఎంతో ఉపయోగకరం అని ఎస్.ఐ అనిత అన్నారు,జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు, బాపట్ల హెడ్క్వార్టర్ శక్తి బృందం ఎస్.ఐ అనిత మంగళవారం బాపట్ల మండలం కొండుబోట్లవారి పాలెంలోని ఉమ్మారెడ్డి వెంకాయమ్మ జడ్పీహెచ్ హై స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ అనిత మాట్లాడుతూ, మహిళల భద్రతకు శక్తి యాప్ ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్లో శక్తి యాప్ను తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో యాప్లోని %టూూ% బటన్ను నొక్కిన వెంటనే సంబంధిత పోలీసులు స్పందించి సహాయం అందిస్తారని తెలిపారు. అలాగే, శక్తి వాట్సాప్ నంబర్ 7993485111 ద్వారా 24 గంటల పాటు మహిళలు, బాలికలు తమ సమస్యలను నేరుగా పోలీసులకు తెలియజేయవచ్చని వివరించారు. పిల్లల భద్రతకు సంబంధించి గుడ్ టచ్ %-% బ్యాడ్ టచ్ అంశాన్ని వివరించారు. ఎవరి ప్రవర్తన వల్లనైనా అసౌకర్యంకు గురైతే వెంటనే తల్లిదండ్రులు, గురువులు లేదా పోలీసులకు




సమాచారం ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై కలిగే ప్రతికూల ప్రభావాలను వివరించి, చట్టపరంగా అటువంటి వివాహాలు నేరమని తెలిపారు. అంతేగాక, ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, మహిళలు/పిల్లలపై వేధింపులు, లేదా ఇతర చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించిన సమాచారం తెలిసిన వెంటనే 100, 112 వంటి అత్యవసర నంబర్లకు ఫోన్ చేసి తెలపాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల హెడ్క్వార్టర్ శక్తి బృందం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన జాతీయ స్వచ్ఛ సౌందర్య దినోత్సవం

కాకినాడ, జూలై 15 (నిజం ప్రతినిధి):స్థానిక సర్పవరం జంక్షన్ వద్ద ఉన్న సవిత ఆసుపత్రి లో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రముఖ చర్మ వ్యాధుల వైద్య నిపుణులు డా శ్రీనివాస శర్మ గారిచే చర్మ సౌందర్యం మరియు సంరక్షణ పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా.అడ్డాల మాట్లాడుతూ,జూలై 15న జరిగే జాతీయ స్వచ్ఛ సౌందర్య దినోత్సవం మన చర్మ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఆరోగ్యకరమైన పదార్థాలతో ఉత్పత్తి చేయబడిన, స్థిరమైన మరియు ప్రకృతి సిద్ధమైన ఉత్పత్తులను వాడటం మరియుసేంద్రీయ మొక్కల ఆధారిత పదార్థాల వాడకం గురించి అవగాహన పెంచడం, అలాగే సౌందర్య ఉత్పత్తులలో హానికరమైన మరియు అనవసరమైన పదార్థాలను నివారించడం కోసం జాతీయ స్వచ్ఛ సౌందర్య దినోత్సవం స్థాపించబడిందనిఅన్నారు. చర్మ వ్యాధుల వైద్య నిపుణులు డా శ్రీనివాస శర్మ మాట్లాడుతూ" వైద్యపరంగా ధృవీకరించబడిన వయస్సు-వ్యతిరేకత మరియు మచ్చల తొలగింపు ప్రయోజనాలతో ఉత్పత్తులను రూపొందించడానికి ప్రామాణికమైన సేంద్రీయ పదార్థాల వాడకాన్ని ఈ ఉద్యమం ముందుకు నడిపిస్తుందని.క్లీన్ బ్యూటీ" అంటే సౌందర్య ఉత్పత్తులలో హానికరమైన రసాయనాలు లేకుండా, ఆరోగ్యకరమైన పదార్థాలతో తయారు చేసిన ఉత్పత్తులను సూచిస్తుందని జాతీయ పరిశుభ్ర సౌందర్య దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా మీ చర్మం పట్ల ప్రేమను చూపించడం ,, జాతీయ పరిశుభ్ర సౌందర్య దినోత్సవాన్ని జరుపుకోవడంలో అత్యంత ముఖ్యమైన అంశాలలో ఒకటి అని అన్నారు ,చర్మ సంరక్షణ కోసం చర్మ వ్యాధుల వైద్య నిపుణులనే సంప్రదించాలని,అంతేగానీ యు ట్యూబ్ లు,సెలూన్ లు, స్పా లు లేదా కాస్మటాలజీ కోర్సులు చేసిన పేరుతో ఉన్న



వైద్యశాలలో చేయించుకుంటే మన చర్మం కోలుకోలేని విధంగా దెబ్బ తింటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.